Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 126 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 22 - 11 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# ప్రజారోగ్యంలో సంజీవని ప్రాజెక్టు దేశానికే ఓ దిక్సూచి

**- 2026 ఏప్రిల్ 1 నుంచి యూనివర్సల్ హెల్త్ పాలసీ అమల్లోకి వచ్చేలా కార్యాచరణ - పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలతో ప్రజలకు ప్రయోజనం...త్వరగా అందుబాటులోకి తేవాలి - వైద్య కళాశాలలు పూర్తయితే గ్రామీణ ప్రాంతాలకూ ఆధునిక వైద్యం - వైద్యారోగ్యశాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి, (రాజధాని వార్తలు):** మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిన చేపడుతున్నా పర్యవేక్షణ, అజమాయిషీ మాత్రం ప్రభుత్వం చేపడుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పేదలకు ఉచితంగా మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నట్టు వెల్లడించారు. వైద్యారోగ్య శాఖపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఈ సమీక్షలో భాగంగా మెడికల్ కాలేజీల నిర్మాణం, కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్శల్ హెల్త్ స్కీంపై అధికారులతో సమీక్షించారు. పీపీపీ కింద తొలి విడతలో చేపట్టనున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణ ప్రక్రియ ముఖ్యమంత్రి ఆరా తీశారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియలో భాగంగా నాలుగు దశలు దాటామని..వచ్చే నెలాఖరు నాటికి టెండర్ ప్రక్రియను పూర్తి చేస్తామని అధికారులు వెల్లడించారు. మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. పీపీపీ విధానంలో చేపడుతున్న వైద్య కళాశాలల ద్వారా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే అందే ఆధునిక వైద్య సదుపాయాలు గ్రామీణ ప్రాంతాలకూ అందుతాయని సీఎం అన్నారు. ప్రజలకు, విద్యార్థులకు అంతిమంగా మొత్తం సమాజానికి ఈ మెడికల్ కాలేజీలతో ప్రయోజనం కలుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణం కోసం 50 ఎకరాలు కేటాయించాం. ఈ 50 ఎకరాల్లో 25 ఎకరాలు మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలి. మిగిలిన 25 ఎకరాల్లో నర్సింగ్, పారామెడికల్, డెంటల్ లాంటి ఆయుర్వేద, వెల్ నెస్ సెంటర్, యోగా కేంద్రాలు కూడా ఏర్పాటు చేసి ఇంటిగ్రేట్ చేయాలి. ఆస్పత్రుల్లో 70 శాతం మేర పడకలు పేదలకు ఉచితంగా కేటాయిస్తున్నాం. అలాగే వైద్య సేవలు కూడా ఉచితంగానే ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ మోడళ్లలో నిర్వహిస్తున్న ఆస్పత్రులు ఉన్నాయి. వాటిని అధ్యయనం చేయండి. రోగుల మెరుగైన, నాణ్యమైన సేవలు సులభంగా అందాలి. ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం ఈ వైద్య కళాశాలలు పనిచేసేలా చూడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ చేస్తున్న ఆస్పత్రులకు రేటింగ్ ఇవ్వాలి. నీతి ఆయోగ్ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ప్రమాణాలు, నిబంధనలు ఉండాలి". అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**దేశానికే దిక్సూచి సంజీవని ప్రాజెక్టు**

కుప్పంలో పైలట్‌గా అమలు చేస్తున్న డిజినెర్వ్ సెంటర్ సంజీవని ప్రాజెక్టు రాష్ట్రానికి ఓ గేమ్ చేంజర్‌గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగంలో దేశం మొత్తానికి ఓ దిక్సూచిగా ఈ ప్రాజెక్టు నిలిచే అవకాశం ఉంటుందని అన్నారు. డిజిటల్ హెల్త్ రికార్డులను ద్వారా ప్రజారోగ్యాన్ని పర్యవేక్షిస్తామని అన్నారు. ప్రస్తుతం కుప్పంలో పైలట్ గా చేస్తున్న సంజీవని ద్వారా 3.38 లక్షల మందికి సంబంధించిన ఆరోగ్య వివరాలను సేకరించాలని సూచించారు. కుప్పంలో రిజిస్టర్ అయిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి వ్యాధుల ప్రొఫైల్స్ ను సిద్ధం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా కుప్పంలో ప్రజల ఆరోగ్య పరిస్థితి డిజిట్ హెల్త్ రికార్డులు సిద్ధం చేశామని తెలిపారు. 49 వేల మంది రోగులకు సంబంధించిన డేటాను సేకరించామని అధికారులు తెలిపారు. బ్లడ్ ప్రొఫైల్, అనీమియా, కార్డియాక్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, డయాబెటీస్ లాంటి వాటిని గుర్తించి డేటా రూపొందించామని వివరించారు. 2026 జనవరి 1వ తేదీ నుంచి చిత్తూరు జిల్లా మొత్తానికి ఈ సంజీవని ప్రాజెక్టును ప్రారంభించనున్నట్టు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రానికి కూడా ఈ ప్రాజెక్టును విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సంజీవిని ప్రాజెక్టు సమర్థంగా అమలు చేస్తే వైద్యారోగ్యంలో ప్రభుత్వం చేసే వ్యయం గణనీయంగా తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు. టాటా- బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్న ఈ ప్రాజెక్టు దేశానికే ఆదర్శం కావాలని సీఎం ఆకాంక్షించారు. వీటితో పాటు రాష్ట్రంలో ప్రత్యేకంగా నేచురోపతి ఆస్పత్రితో పాటు యోగా కోసం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ప్రజారోగ్యంలో ప్రివెంటివ్, క్యురేటివ్ విధానం**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్సు విధానాన్ని 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 12 లక్షల క్లెయిమ్‌లు ఆస్పత్రుల నుంచి ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టుకు వస్తున్నాయని తద్వారా ఒక నెలకు రూ.330 కోట్ల వ్యయం చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఏ వ్యాధికి ఎంత వ్యయం చేస్తున్నామో విశ్లేషించాలని సిఎం సూచించారు. ప్రత్యేకించి ప్రజారోగ్యంలో ప్రివెంటివ్, క్యురేటివ్ విధానం ద్వారా వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వం చేస్తున్న వ్యయంతో పాటు ప్రజల వ్యక్తిగత వ్యయం కూడా తగ్గేలా చూడాలని స్పష్టం చేశారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించేందుకు ఓ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ముఖ్యమంత్రి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షకు వీడియో కాన్ఫరెన్సు ద్వారా వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. సమీక్షలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు సౌరబ్ గౌర్, వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు.

## చరమాంక దశకు జగన్ రాజకీయ జీవితం..అశోక్ బాబు సంచలన కామెంట్స్



**అమరావతి, (రాజధాని వార్తలు):** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 11 సీబీఐ, 9 ఈడీ చార్జిషీట్లు ఉన్న జగన్.. కోర్టుకు హాజరైన తీరు 'చావుకి, పెళ్ళికి ఒకే భజంత్రి' అనే సామెతను గుర్తు చేసిందంటూ ఎద్దేవా చేశారు. గతంలో సీనియర్ నాయకులు లాలూ, పీవీ నరసింహారావు నిరాడంబరంగా కోర్టుకు హాజరయ్యారని గుర్తు చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పంథా మార్చారన్నారు. గతంలో ఖర్చుల పేరు చెప్పి వాయిదాలు అడిగిన జగన్.. ఇప్పుడు చార్టెడ్ ఫ్లైట్‌లో వచ్చి వేల మందితో హడావుడి చేసి కోర్టుకు హాజరవడం విచిత్రమన్నారు. కోర్టు హాజరులో ఇంత బల ప్రదర్శన చూస్తే అసెంబ్లీకి వెళ్తున్నారా, కోర్టుకు వెళ్తున్నారా అనే సందేహం కలిగించిందని మాజీ ఎమ్మెల్సీ అన్నారు. అసెంబ్లీకి రాని వ్యక్తి కోర్టుకు వెళ్లేటప్పుడు ఇంత ఆర్భాటం అవసరమా అని సామాన్య ప్రజలు కూడా ప్రశ్నిస్తు న్నారన్నారు. జగన్ ఒక రకమైన ఉన్మాదం, భయంతో ఉన్నారని.. అతని రాజకీయ జీవితం చరమాంక దశకు చేరుకుందంటూ వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చి జగన్ స్థాయి ఏంటో చెప్పేశారన్నారు. ఏ కేసులో శిక్ష పడినా రాజకీయ భవిష్యత్తు ఖతం అవుతుందని.. 2029లో కడపలో కూడా గెలవలేరని పేర్కొన్నారు. ల్యాండ్, శాండ్, వైన్ కుంభకోణాలలో లక్షల కోట్లు అవినీతి చేశారని...అన్ని వేళ్ళు తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయని అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో మొదట చంద్రబాబు నాయుడుపై నింద వేశారని.. కానీ ఇప్పుడు సీబీఐ సాక్ష్యాలు.. జగన్, అతని భార్య వైపు చూపిస్తున్నాయని తెలిపారు. తల్లిని, చెల్లెలిని సరిగ్గా చూడని వ్యక్తి రాష్ట్రాన్ని ఏం చూస్తారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ఈ బల ప్రదర్శనలకు భయపడదని.. దీనివల్ల నష్టపోయేది జగన్, అతని శ్రేణులు మాత్రమే అని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ఆర్థిక విధ్వంసం నుంచి బయట పడటంపై దృష్టి సారించిందని తెలిపారు. వైసీపీ శ్రేణులు వాస్తవాలు గమనించి, జగన్‌తో ఉండాలా? వద్దా? అనేది ఆలోచించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు హితవు పలికారు.

## యస్ ఆర్ యం విశ్వవిద్యాలయానికి కార్మిక శాఖ నోటీసులు




**అమరావతి, (రాజధాని వార్తలు):** కార్మిక శాఖ ఇటీవల యస్ఆర్ యం విశ్వవిద్యాలయం, అమరావతికి నోటీసులు జారీ చేసింది. గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రూ. 5.13 కోట్ల కార్మిక సెస్ ఉన్నట్లు తెలుస్తోంది. చెల్లించని కార్మిక సెస్ చెల్లింపులకు సంబంధించి జిల్లా కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదులు అందాయి. దీనికి సంబంధించి కార్మిక శాఖ యస్ఆర్యం విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌కు 2025 నవంబర్ 24న విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపింది. ఐతే ఇటీవల ఫుడ్ పాయిజనింగ్ కారణంగా దాదాపు 300 మంది విద్యార్థులు ప్రభావితం అవటం తెలిసిందే. ఇప్పుడు కార్మిక సెస్ సమస్య తలెత్తింది. మొత్తం మీద ఈ యస్ ఆర్ యం విశ్వవిద్యాలయం, అమరావతి క్యాంపస్‌లో సమగ్ర విచారణ చేసి చట్ట ఉల్లంఘనలు జరగకుండా ప్రభుత్వం, యాజమాన్యం చూడాలి. లేకపోతే నష్టపోయేది విద్యార్థులే.

## 23న విద్యాదాత గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి

**- పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం**




**గుంటూరు, (రాజధాని వార్తలు):** సంస్కృత భాషా పోషకులు, ఆయుర్వేద వైద్యాభిమానులు, మహాదాత కీర్తిశేషులు గోరంట్ల వెంకన్న 78వ వర్ధంతి మహోత్సవాలను ఈనెల 23 వ తేదీ ఆదివారం ప్రకాశం జిల్లా నాగలుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామ శ్రీ గోరంట్ల వెంకన్న కళాశాల ప్రాంగణంలో వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపక ధర్మకర్త గోరంట్ల పెద్ద వీరయ్య, ఈవో వి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ (1972 – 2022) విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరుగుతుందని కళాశాల విద్యార్థి సంస్థ పూర్వ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు తెలిపారు. 1972 -73 నుంచి 1981- 82 వరకు భాషా ప్రవీణ, విద్యా ప్రవీణ, అప్పటి నుంచి బిఏ ఓఎల్ తెలుగు, సంస్కృత కోర్సులలో డిగ్రీ పూర్తి చేసిన వేలాదిమంది విద్యార్థులు దేశం నలుమూలా సంస్కృతాంధ్ర పండితులుగా ఉన్నత హోదాలలో ఎంతగానో రాణిస్తున్నారని నిమ్మ రాజు తెలిపారు. ఇదే సందర్భంగా 2024 మెగా డీఎస్సీలో ఉపాధ్యాయులుగా నియమితులైన పూర్వ విద్యార్థులకు చిరు సత్కారం, పూర్వ విద్యార్థి నారాయణ బాలసుబ్రహ్మణ్యంచే అష్టావధానం, పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు జరుగుతాయని నిమ్మరాజు ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా భూముల రీ సర్వే చేయండి : రఘురామ



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నంలో భూ సంబంధిత సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, రాష్ట్ర శాసన సభాపక్ష ఫిర్యాదుల కమిటీ చైర్మన్ రఘురామ కృష్ణరాజు సూచించారు. శుక్రవారం విశాఖపట్నం కలెక్టరేట్‌లో సమగ్ర భూ సర్వే అంశాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు రఘురామ. ఈ సమావేశానికి సభ్యులు కొణతాల రామకృష్ణ, పల్లా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, శాసనసభ డిప్యూటీ సెక్రటరీ రాజ్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగ కమిషనర్ ఆర్.కూర్మనాథ్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, విశాఖ, భీమిలి ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాధుర్, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడారు. విశాఖపట్నంలో భూముల రీసర్వేలో ప్రజల నుంచి వస్తున్న ఇబ్బందులపై చర్చించినట్లు తెలిపారు. రీసర్వేలో తమ కమిటీకి స్థానికుల నుంచి పలు ఫిర్యాదులు వచ్చాయని.. వీటిని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వేలో తమ కమిటీ కొన్ని సూచనలు చేసిందని తెలిపారు. భూ సమస్యలను రీసర్వే ద్వారా పరిష్కరించడానికి ఒక సంవత్సరం గడువు పెంచమని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. ప్రజలు గందరగోళానికి గురి కాకుండా పారదర్శకమైన రీతిలో రీ-సర్వే జరగాలని రఘురామ రాజు ఆదేశించారు.

**రెండు లక్షల ఫిర్యాదులు పరిష్కరించాం: కూర్మనాథ్**

భూముల రీసర్వేను 6,688 గ్రామాల్లో పూర్తి చేశామని ఏపీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం డైరెక్టర్ ఆర్. కూర్మనాథ్ తెలిపారు. రీసర్వేలో 7 లక్షల ఫిర్యాదులు వచ్చాయని.. 3 లక్షల కేసులు పరిష్కరించలేనివిగా ఉన్నాయని వివరించారు. ఇప్పటికే ప్రజల నుంచి వచ్చిన రెండు లక్షల ఫిర్యాదులను పరిష్కరించామని చెప్పుకొచ్చారు. 7200 గ్రామాల్లో రీసర్వే చేయాల్సి ఉందని కూర్మనాథ్ పేర్కొన్నారు.

## అన్యమత చిహ్నాలతో తిరుమలకు వాహనం - అలిపిరి భద్రతా ఉద్యోగిపై చర్యలు

**తిరుమల, (రాజధాని వార్తలు):** అన్యమత చిహ్నాలతో ఉన్న వాహనాన్ని గుర్తించి అడ్డుకోవడంలో నిర్లక్ష్యం వహించారంటూ అలిపిరి టోల్ సిబ్బంది ఒకరిని విధుల నుంచి టీటీడీ తొలగించింది. టీఎన్ 31 ఏఈ 4073 నెంబరు గల టెంపో ట్రావెలర్ గురువారం అలిపిరి దాటి నిరాటంకంగా తిరుమలకు చేరుకుంది. ఫైర్ స్టేషన్‌కు వెనుక పార్కింగ్‌లో ఉన్న తమిళనాడుకు చెందిన ఈ వాహనంలో అన్యమత చిహ్నం, స్టిక్కర్‌తో ఉండడాన్ని కొందరు గుర్తించి విజిలెన్స్, మీడియాకు సమాచారమిచ్చారు. విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని అన్యమత చిహ్నాలను తొలగించారు. కాగా అలిపిరి తనిఖీ కేంద్రంలోని తొమ్మిదోలైన్ నుంచి వాహనం వచ్చిందని గుర్తించి, అక్కడ విధుల్లో ఉన్న వాసు అనే భద్రతా ఉద్యోగిని తొలగించి, శాఖాపరమైన చర్యలు తీసుకున్నామని టీటీడీ తెలిపింది. వాహన డ్రైవర్ గోబి, యజమానిపై కేసు నమోదు చేశారు.

# సానుభూతి కాదు...సహానుభూతి చూపండి

**- ఇతర వర్గాలతో సమానంగా ఎస్సీలు ఎదగాలి - వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలి : రాష్ట్ర ఎస్సి కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ జిల్లాలో విస్తృత పర్యటన**









**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఎస్సీల పట్ల సానుభూతి కాకుండా, వారి బాధలను మనస్ఫూర్తిగా అర్థం చేసుకొని సహానుభూతి చూపించాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కెఎస్ జవహర్ కోరారు. ఇతర వర్గాలతో సమానంగా ఈ 15 శాతం జనాభా కూడా అభివృద్ధి చెందేందుకు ప్రతీఒక్కరూ సహకారం అందించాలని సూచించారు. కమిషన్ సెక్రటరీ ఎస్.చినరాముడుతో కలిసి ఛైర్‌పర్సన్ జవహర్ గురువారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. కమిషన్‌కు కలెక్టరేట్ వద్ద అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పి ఏఆర్ దామోదర్‌తో కలెక్టర్ ఛాంబర్లో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. అంతకుముందు స్థానిక జిల్లా పరిషత్ అతిధి గృహంలో ప్రజలనుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 45 వినతులు అందాయి. మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి, ఎస్సీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలుతీరును తెలుకున్నారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయి పరిస్థితులను ఛైర్‌పర్సన్ పరిశీలించారు. సమీక్షా సమావేశంలో ఛైర్‌పర్సన్ జవహర్ మాట్లాడుతూ, సంగీత సాహిత్యాలకు నిలయమైన విజయనగరం జిల్లాపై తనకు ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. జనాభాలో సుమారు 15 శాతంగా ఉన్న ఎస్సీలకు భరోసా కల్పించాలని, వారికి సామాజిక న్యాయంతోపాటు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు అందేలా చూడాలని సూచించారు. అట్రాసిటీ కేసులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే కాకుండా, గాయపడిన వారి మనసులకు స్వాంతన చేకూర్చాలని కోరారు. ఎన్నో సామాజిక ఉద్యమాలు జరిగిన ఈ ప్రాంతంలో కూడా ఎస్సీల పట్ల వివక్షత కొనసాగుతుండటం బాధాకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితి మారేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలనూ తీసుకోవాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. వారికి విద్య, వైద్యం, చక్కని ఆహారం అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో కూడా ఎస్సీలకు తమ వాటా దక్కేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం పొందుతున్న ప్రయివేటు విద్యాసంస్థల్లో కూడా ఎస్సీలకు రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎక్కువగా పర్యటిస్తూ, పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. ఆర్‌డిఓ, డిఎస్‌పి స్థాయి అధికారులు ఎస్సి బాలుర హాస్టళ్లను తరచూ తనిఖీ చేయాలని ఆదేశించారు. కమిషన్ కార్యదర్శి చినరాముడు మాట్లాడుతూ, దళితులనుంచి వచ్చే ఫిర్యాదుల్లో ఎక్కువ శాతం భూములకు సంబంధించినవే వస్తున్నాయని చెప్పారు. వారి సమస్యలకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని, చూపలేని పక్షంలో కారణాలను సవివరంగా తెలియజేసి, పరిష్కార మార్గం చూపించాలని సూచించారు. కులం పేరుతో దూషిస్తున్నారన్న కేసులు ఈ ప్రాంతంలో ఎక్కువగా వస్తున్నాయని, వీటిని అరికట్టాలని కోరారు. ఎస్సీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, అందువల్లే కమిషన్ కు తొలిసారిగా ఒక ఐఏఎస్ అధికారిని కార్యదర్శిగా నియమించిందని తెలిపారు. జిల్లాలో విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశాలు, సివిల్ రైట్స్ డే నిర్వహణ చక్కగా జరుగుతోందని అభినందించారు. కమిషన్ ఆదేశాలపై జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి స్పందిస్తూ, 15 రోజుల్లో తగిన చర్యలను తీసుకుంటామని తెలిపారు. పిజిఆర్‌ఎస్‌లో పింఛన్‌దారుల సంతృప్తే ముఖ్యంగా వివిధ చర్యలను తీసుకుంటున్నామని చెప్పారు. దీనిలో భాగంగా అసంతృప్తి వ్యక్తం చేసిన ఫిర్యాదుదారులను మండల ప్రత్యేకాధికారులు నేరుగా సంప్రదించి, వారి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతోందని వివరించారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాల్లో ఎస్సీల వివరాలను అందజేస్తామని చెప్పారు. పారిశుధ్యం, త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టామని, అన్ని పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు.

అదేవిధంగా ప్రతీనెలా హాస్టళ్లు, పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ, జిల్లాలో అట్రాసిటీ కేసుల విషయంలో ప్రత్యేక దృష్టి పెడుతూ బాధితులకు న్యాయం అందేవిధంగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఎస్సి కాలనీలు, దళిత వాడల్లో తరచూ పర్యటిస్తూ వారికి భరోసా కల్పించేందుకు తమ శాఖ పరంగా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధ వన్, ఏఎస్పి సౌమ్యలత, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సాంఘిక సంక్షేమశాఖ డిడి అన్నపూర్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఇడి వెంకటేశ్వర్రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలన్నీ 100 శాతం పూర్తి చేస్తాం

**- రైతులకు ఏ సమస్య ఉన్న సీఆర్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటాం - లంక భూములకు ఎన్జీటీ అనుమతులు ఇవ్వాలి - ఒకరిద్దరు రైతులు తాము కోరుకున్న చోటే ప్లాట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు - నిబంధనలకు వ్యతిరేకంగా ఏ ఒక్కరికి ప్లాట్లు కేటాయించే అవకాశం లేదు**









**అమరావతి, (రాజధాని వార్తలు):** రైతులకు ఇచ్చిన హామీలన్నీ 100% పూర్తి చేస్తామని మరోసారి స్పష్టం చేశారు మంత్రి నారాయణ. రైతులతో ఎవరు అవహేళనగా మాట్లాడలేదని, రైతులకు ఏ సమస్య ఉన్న రాజధానిలోని సి ఆర్ డి ఏ కార్యాలయంలో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని మంత్రి నారాయణ తెలిపారు. ఈరోజు ఉదయం రాజధాని గ్రామాలైన వెంకటపాలెం, ఉద్దండరాయునిపాలెం గ్రామాలలో పర్యటించి అమరావతిలో సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన ఈ హెల్త్ సెంటర్స్, అంగన్వాడీ కేంద్రాల, స్కూల్‌ను పరిశీలించారు. నిర్మాణం జరుగుతున్నా 15 అంగన్వాడీ భవనాలు, 14 పీహెచ్సీ భవనాలు, 14 స్కూల్, ఒక మల్టీ పర్పస్ స్మశాన వాటిక నిర్మాణం,మౌలిక సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటి ద్వారా రాజధాని గ్రామాలలో నాణ్యమైన విద్య వైద్య సదుపాయాలు కలగనున్నాయి.

వీలైనంత త్వరగా మిగిలి ఉన్న పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గ్రామ కంఠాలు, జరీబు భూములు జరీబు, లంక భూములు సమస్యలపై ప్రతిరోజు అధికారులతో చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. లంక భూముల కు ఎన్జీటీ అనుమతులు ఇవ్వడం లేదని, ఒకరిద్దరు రైతులు తమకు కోరుకున్న చోటా ఫ్లాట్స్ కావాలని డిమాండ్ చేస్తున్నారని, నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడ రిటర్న్ బుల్ ఫ్లాట్స్ ఇచ్చే అవకాశం లేదని మంత్రి నారాయణ తెలియజేశారు. రాజధాని రైతులకు ఇచ్చిన ప్లాట్‌లలో మౌలిక సదుపాయిల పనులు వేగంగా జరుగుతున్నాయని, రాజధానిలో మొత్తం 29,421 మంది రైతులకు 61,433 ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లు పూర్తి అయ్యాయని తెలిపారు. ఇంకా కేవలం 2,270 మంది రైతులకు 7,988 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, ప్రతిరోజు 30 నుంచి 40 రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయని వివరించారు. గత 21 రోజుల్లో 231 మందికి 443 ప్లాట్ల రిజిస్ట్రేషన్ పూర్తి చేసామని తెలిపారు. మొత్తం 30,635 మంది రైతులలో 29,644 మందికి ప్లాట్లు కేటాయింపు పూర్తయిందని తెలిపారు. ఇంకా 991 మంది రైతులకు మాత్రమే ప్లాట్లు కేటాయించాల్సి ఉందని వివరించారు. కోర్టు కేసులు, కుటుంబ తగాదాలు కారణంగా ప్లాట్ల కేటాయింపు, పెండింగ్లో ఉన్నాయని అన్నారు.

ఒకరిద్దరు రైతులు అనవసరంగా సోషల్ మీడియాలో రకరకాల పోస్ట్ పెడుతున్నారని, రైతుల ఎవరికీ అన్యాయం జరగదని రైతులకు ఏ సమస్య ఉన్న పరిష్కారం చూపిస్తామని మూడు సంవత్సరాల రాజధాని పూర్తి చేసి తీరుతామని మరోసారి మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# ఎస్.హెచ్.జీ మహిళలను పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దండి: మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**- బ్యాంకు రుణాలు సకాలంలో అందే విధంగా చర్యలు చేపట్టాలి - సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ) పని తీరుపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమీక్షా సమావేశం - రూ.16 వేల 846 కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు మంజూరు, తదితర అంశాలపై సమీక్షా సమావేశం**




**అమరావతి, (రాజధాని వార్తలు):** స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని, వారికి అవసరమైన బ్యాంకు రుణాలను సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం విజయవాడ సెర్ప్ కేంద్ర కార్యాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్‌ల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. రైతుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు వాసన్ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలపై సమీక్షించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష మంది స్వయం సహాయక సంఘ సభ్యులను మహిళా వ్యవస్థాపకులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, కొత్త సంస్థల ఏర్పాటుపై అధికారులతో మంత్రి చర్చించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ. 578.08 కోట్లతో,39 వేల 371 మంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు వ్యాపార సేవా, పారిశ్రామిక సంస్థలను ఏర్పాటు చేయగా, మిగిలిన లక్ష్యాలను వచ్చే ఏడాది మార్చ్‌లోగా సాధించాలని అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు. బ్యాంకుల ద్వారా ఈ ఆర్థిక ఏడాదిలో ఇప్పటి వరకు రూ.16,846 కోట్ల రుణాలు ఇవ్వగా, మార్చి 2026 లోగా రూ. 32 వేల 322 కోట్ల రుణాలు స్వయం సహాయక సంఘాలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సెర్ప్ ద్వారా 520 ఎఫ్పీవో (రైతు ఉత్పత్తిదారుల సంఘాలు)లు ఏర్పాటు చేయగా, హైఫర్ ఇంటర్నేషనల్, వాసన్, కాల్గుడి, బ్రెడ్స్ సంస్థల సహకారంతో రైతు ఉత్పత్తి సంస్థలు బలోపేతం చేసి, రైతులకు కావలసిన విత్తనాలు, ఎరువులు అందించి, రైతులు పండించిన పంటలను, ఎఫ్పీఓ ద్వారా సేకరించి, పంటలను ప్రాసెస్ చేసి, బహిరంగ మార్కెట్ లో విక్రయించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆదాయం పెంచే విధంగా పని చేయాలని సూచించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఈ ఆర్థిక ఏడాదిలో 175 కోట్ల సామాజిక పెట్టుబడి నిధి రుణాలను స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుపరుచుటకై మంజూరు చేయడం జరిగిందని, సామాజిక పెట్టుబడి నిధి రుణాలు మంజూరు మరియు తిరిగి చెల్లింపు సహా అన్ని వివరాలను ఆన్లైన్ ద్వారా పారదర్శకంగా చేపట్టినందుకు గానూ అధికారులను మంత్రి అభినందించారు. స్వయం సహాయక సంఘ మహిళలను వ్యవస్తాపకులుగా తయారు చేయడానికై, ఐఐఎం విశాఖపట్నంను ఇన్క్యుబేషన్ సెంటర్ గా భారత ప్రభుత్వం గుర్తించిన నేపథ్యంలో, 150 మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు, శాఖా పరంగా అవసరమైన చర్యలను చేపట్టాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ, డిప్యూటి సీఈఓ శ్రీరాముల నాయుడు, స్త్రీనిధి ఎండీ హరిప్రసాద్ తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పోలవరంలో కేంద్ర బృందం





**పోలవరం, (రాజధాని వార్తలు):** పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ తీరును పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర బృందం ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర జల సంఘం డిజైన్లు, పరిశోధన విభాగం ఎక్సఫిషియో సభ్యుడు ఆదిత్య శర్మ, కేంద్ర జల సంఘం చీఫ్ ఇంజనీర్ ఎస్ ఎస్ భక్షి, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం. రఘురాం, క్వాలిటీ కంట్రోల్ విభాగం సిఈ కె శేషుబాబు తదితరులు. ప్రాజెక్టులో కీలక నిర్మాణాలు డయాఫ్రమ్ వాల్, గ్యాప్ 1, 2, ఈ సి ఆర్ ఎఫ్ నిర్మాణాన్ని పరిశీలించనున్న బృందం . జలవనరుల శాఖ ఈ ఎన్ సి కె నరసింహమూర్తి, పోలవరం ఎస్ ఈ కె రామచంద్రరావు, ఎం ఈ ఐ ఎల్ జిఎం ఏ గంగాధర్, డిజీఎం మురళి పమ్మితో సమావేశమైన కేంద్ర బృందం. కేంద్ర జల సంఘం ఆమోదించిన డిజైన్ల ఆధారంగా పనుల పురోగతిపై రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో చర్చిస్తున్న కేంద్ర బృందం.





## శ్రీవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# "రోడ్డు భద్రతా - ప్రమాదాల నియంత్రణ" పై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** "రోడ్డు భద్రతా – ప్రమాదాల నియంత్రణ" అంశంపై రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి అడిషనల్ డిజిపి రోడ్ సేఫ్టీ కెటి.ఉజేలా, ఐపిఎస్, డిఐజి రోడ్ సేఫ్టీ విజయరావు నేతృత్వంలో నిర్వహించచడుతున్న వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా పోలీసు కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల, ఐపిఎస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో స్టేట్ హైవే, నేషనల్ హైవే మరియు ఇతర గుర్తించబడిన బ్లాకు స్పాట్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, చేపడుతున్న కార్యక్రమాలు, రోడ్ సేఫ్టీ పరికరాల సేకరణ వాటి ఉపయోగం, రోడ్డు భద్రతకు సంబందించి అన్ని శాఖల సమన్వయంతో సైనేజ్ బోర్డులు, లైటింగ్ సిస్టం, పెయింటింగ్ వర్క్స్, ట్రాఫిక్ కోన్స్ తదితర రోడ్డు ఇంజనీరింగ్ సంబంధిత అంశాలపై చర్చించి జిల్లా అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై గుర్తించిన బ్లాకు స్పాట్ లలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, చైతన్య కార్యక్రమాలు, రోడ్ సేఫ్టీ పరికరాల సేకరణ వాటి ఉపయోగం, తదితర అంశాలను సమీక్షించారు. రోడ్డు భద్రత




కోసం చేపట్టాల్సిన & నియంత్రణా చర్యలపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా యస్.పి.తో పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య, రూరల్ డిఎస్పీ జి.శ్రీనివాసరావు, డిటిసి డిఎస్పీ గిరిధర్, కావలి డిఎస్పీ శ్రీధర్, డిసిఆర్‌బి సిఐ రామారావు, పిసిఆర్ సిఐ భక్తవత్సల రెడ్డి, ఎస్బీ-1 సిఐ వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ సిఐ వెంకట రెడ్డిలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడడమే ప్రధాన లక్ష్యం

## - పూర్తిస్థాయిలో ప్రమాదాల నివారణకు చర్యలు - ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయండి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రోడ్డు ప్రమాదాల నుంచి ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను సత్వరమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక దృష్టిపెట్టాలని కమిటీలోని అధికారులకు సూచించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఎన్‌హెచ్ అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, రేడియం పెయింటింగ్ వేయాలని సూచించారు. బుజబుజనెల్లూరు నుంచి భగత్‌సింగ్ కాలనీ వరకు 9 ప్రమాదభరిత ప్రాంతాల్లో ప్రమాదాలు జరగకుండా అన్ని నివారణ చర్యలు సత్వరమే తీసుకోవాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. జాతీయరహదారి కూడళ్ల వద్ద సైనేజ్ బోర్డులు, సోలార్ బ్లింకింగ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. నెల్లూరు ఆర్టీసీ బస్టాండు వద్ద లోపలికి వెళ్లేటప్పుడు, బయటకు వచ్చేటప్పుడు బస్సులు నిలపకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగర పరిధిలోని మద్రాసు బస్టాండు, ఆర్టీసీ, ఆత్మకూరు బస్టాండ్, స్టోన్ హౌస్‌పేట ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డు మార్జిన్ ఆక్రమణలు లేకుండా వీధి వ్యాపారులు ఎక్కువ సమయం ఉండకుండా ట్రాఫిక్ నివారణకు మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. కందుకూరు, ఆత్మకూరు డివిజన్ల పరిధిలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కలెక్టర్ ఆరాతీశారు. అత్యవసరంగా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలుత పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఎస్పీ డాక్టర్ అజిత వేజండ్ల వివరించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ సౌజన్య, మున్సిపల్ కమిషనర్ నందన్, ఆర్ అండ్ బి ఎస్ఈ రామకృష్ణ ప్రసాద్, డిటిసి చందర్, ఎన్‌హెచ్ఎ పిడి ఎంకె చౌదరి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని, ఆత్మకూరు ఆర్‌డివో పావని, ట్రాఫిక్, పోలీసు శాఖ అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసీ బాధితులకు వి.ఎస్.యూ అండ

## - ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం, ఎంసీఆర్ పాదరక్షల పంపిణీ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ), నెల్లూరు, తమ సామాజిక బాధ్యతలో భాగంగా బి.వి.నగర్‌లోని డామియన్ ఫౌండేషన్ అర్బన్ లెప్రసీ & టిబి సెంటర్లో లెప్రసీ బాధితులకు సహాయ సామగ్రిని పంపిణీ చేసింది. వి.ఎస్.యూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.

ముఖ్య సహకారం: దాతల ఔదార్యం

ఈ కార్యక్రమంలో లెప్రసీ బాధితులకు అవసరమైన ధాన్యాలు మరియు ఎంసీఆర్ (మైక్రో సెల్యులార్ రబ్బర్) పాదరక్షలు పంపిణీ చేశారు. లెప్రసీ వల్ల కాళ్లలో వచ్చే సమస్యలను నివారించడానికి ఎంసీఆర్ పాదరక్షలు చాలా కీలకం. డల్లాస్, యు.ఎస్.ఏకు చెందిన సంకురి ప్రవీణ్ రాం అందించిన సహాయం ద్వారా ఈ సామగ్రి పంపిణీ సాధ్యమైంది.

వీసీ సందేశం: 'సేవా భావం విద్యాసంస్థ లక్ష్యం కావాలి'

కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన వి.ఎస్.యూ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించడం ద్వారా విద్యాసంస్థలు సమాజానికి అండగా నిలవాలని ఉద్ఘాటించారు. ముఖ్య అతిథు




లుగా డా. ఎస్.కె.ఖాదర్ వాలి (జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టిబి అధికారి), డా. కె.సునీత (రిజిస్ట్రార్ I/c, వి.ఎస్.యూ), ఆచార్య సి.హెచ్. విజయ (ప్రిన్సిపల్, వి.ఎస్.యూ కళాశాల), సతీష్ (ప్రాజెక్ట్ మేనేజర్, DFIT), ఈ సేవా కార్యక్రమాన్ని వి.ఎస్.యూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం సమర్థంగా సమన్వయం చేశారు. లెప్రసీ బాధితుల్లో గౌరవం, మనోధైర్యం, ఆశను పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. విశ్వవిద్యాలయం, ఆరోగ్య అధికారులు మరియు అంతర్జాతీయ దాతల సమన్వయం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు మార్గం సుగమం చేస్తుందని వారు పేర్కొన్నారు.

# పల్లిపాళెం ఉప్పుటేరుపై వంతెన పునర్నిర్మాణానికి నిధులు కేటాయించండి


## - కనిగిరి రిజర్వాయర్ షట్టర్లు, సదరన్ ఛానల్, ఈస్టర్న్ ఛానల్, పైడేరు ఎస్కేప్ ఛానల్ దెబ్బతిన్న షట్టర్లు మరమ్మత్తులకు నిధులివ్వండి - పల్లిపాళెం ఉప్పుటేరుపై వంతెన పునర్నిర్మాణానికి సంబంధించి రూ. 14 కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో మెమొరాండం - ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామా నాయుడుతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భేటీ






**కోవూరు, (రాజధాని వార్తలు):** ఇందుకూరు పేట మండలంలోని సముద్ర తీర గ్రామాలైన గంగపట్నం, పల్లిపాళెం మరియు మైపాడు గ్రామా లను అనుసంధానం చేసే పల్లిపాళెం ఉప్పుటేరు పై బ్రిడ్జ నిర్మాణం చేపట్టాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. విజయవాడలోని ఇరిగేషన్ శాఖ క్యాంప్ కార్యాలయంలో మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి నియోజకవర్గ సాగునీటి సమస్య లపై చర్చించారు. పల్లిపాళెం ఉప్పుటేరుపై వంతెన పునర్నిర్మాణా నికి సంబంధించి 14 కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో రూపొందించిన వివరాలను అందచేశారు. 2021లో నివార్ తుఫాను కారణంగా వచ్చిన భారీ వరదల కారణంగా వంతెన ధ్వంసం అయిన విషయాన్ని ఆమె మంత్రి దృష్టికి తెచ్చారు. వర దల్లో బ్రిడ్జ్ కొట్టుకుపోయాక పొలాలకు వెళ్లే రైతులు, సముద్రంలో వేటకెళ్లే మత్స్యకారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు. గంగపట్నం, పల్లిపాళెం మరియు మైపాడు గ్రామాల ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని పల్లిపాళెం ఉప్పుటేరు బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి నిధులు కేటాయించా లని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మంత్రి నిమ్మల రామానాయుడుని కోరారు. అనంతరం కనిగిరి రిజర్వాయర్ షట్టర్లు, సదరన్ ఛానల్, ఈస్టర్న్ ఛానల్ మరియు పైడేరు ఎస్కేప్ ఛానల్ దెబ్బతిన్న షట్టర్లు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయవలసిందిగా ఆమె మంత్రి నిమ్మలకు మనవి చేశారు. పెన్నా డెల్టా పరిధిలోని సాగు నీటి సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. మంత్రి నిమ్మలను కలిసిన వారిలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో పాటు పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, ఎంఎస్ఎంఇ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రపంచ ప్రీమేచ్యూరిటీ దినోత్సవం సందర్భంగా నెలలు నిండకుండానే జన్మించే శిశువులపై అవగాహన పెరగాలి




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రపంచ ప్రీమేచ్యూరిటీ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్, నెల్లూరులోని నియోనాటాలజిస్ట్ డా.ఉదయ కీర్తి నెలలు నిండకుండానే (37 వారాలకు ముందే) జన్మించే శిశువుల ఆరోగ్యం, రిస్కులు మరియు అవసరమైన వైద్య శ్రద్ధ గురించి అవగాహన పెరగాలని సూచించారు. డా.ఉదయ్ కీర్తి మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 13 మిలియన్ల శిశువులు నెలలు నిండకుండానే జన్మిస్తున్నారు. భారతదేశం ఈ సంఖ్యలో గణనీయంగా నిలుస్తోంది. ఇలాంటి వారి అవయవాలు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో పలువురు శిశువులు ప్రత్యేక వైద్య సహాయం అవసరమైన పరిస్థితుల్లో ఉంటారు" అని వివరించారు. నెలలు నిండకుండానే జన్మించే శిశువులు సాధారణంగా ఎదుర్కొనే సమస్యలు: శ్వాసకోశ ఇబ్బందులు, పాలు జీర్ణం కాకపోవడం, ఇన్ఫెక్షన్లకు అధిక ప్రమాదం, మెదడు రక్తస్రావం, గుండె - కాలేయ సమస్యలు, శరీర ఉష్ణోగ్రత నిలకడగా లేకపోవడం, ఎదుగుదల మందగించడం, దృష్టి-వినికిడి సమస్యలు వంటి దీర్ఘకాల ఇబ్బందులు కూడా ఉండే అవకాశం, ఇలాంటి శిశువుల ప్రాణాలను కాపాడడంలో అత్యాధునిక ఎన్ఐసియు సదుపాయాలు, వెంటనే ఇచ్చే చికిత్స, మరియు నిపుణుల పర్యవేక్షణ అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. నెలలు నిండకుండానే జననాన్ని తగ్గించడానికి, మరియు పుట్టిన తర్వాత శిశువులను రక్షించడానికి డా.ఉదయ కీర్తి సూచించిన ముఖ్య సూచనలు: గర్భిణీలు పోషకాహారం, ఐరన్-ఫోలిక్ యాసిడ్ పద్ధతిగా తీసుకోవాలి, రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు నిరంతర వైద్య పర్యవేక్షణలో ఉండాలి, గర్భధారణ సమయంలో ఒత్తిడి, పొగ త్రాగడం, మద్యం వంటి హానికర అలవాట్లను పూర్తిగా నివారించాలి, ప్రమాద గర్భిణీలు ఎన్ఐసియు ఉన్న ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలి, పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడం, శిశువు ఆరోగ్యానికి చాలా కీలకమైన కంగారు మదర్ కేర్ అందించడం, దృష్టి, వినికిడి పరీక్షలు సమయానికి చేయించడం, శిశు వైద్యుల సలహా మేరకు టీకాలు వేయించుకోవడం, "నెలలు నిండకుండానే జన్మించే ప్రతి శిశువుకు సమయానికి శ్రద్ధ, అత్యుత్తమ చికిత్స మరియు కుటుంబ మద్దతు అందితే, వారు ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధించగలరు" అని డా.ఉదయ్ కీర్తి సూచించారు.

# వి.ఎస్.యూ.లో డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వి.ఎస్.యూ.)లో వివిధ డిగ్రీ మరియు ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఓఏ డైరెక్టర్ డాక్టర్ యం.హనుమారెడ్డి సూచించారు. ఈ స్పాట్ అడ్మిషన్లకు చివరి తేదీని నవంబర్ 24, 2024గా నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న కోర్సులు:

B.Com (Computer Applications), BBA (Logistics), B.Sc (Physics), B.Sc (Statistics), B.Sc-M.Sc ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ, B.Sc--M.Sc ఇంటిగ్రేటెడ్ ఫుడ్ టెక్నాలజీ, M.Sc ఇంటిగ్రేటెడ్ మైక్రోబయాలజీ, M.Sc (బయోఇన్ఫర్మేటిక్స్), B.A (పొలిటికల్ సైన్స్).

దరఖాస్తు విధానం: ఆసక్తిగల విద్యార్థులు వెంటనే విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.vsu.ac.in ను సందర్శించి లేదా డీఓఏ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.


# సంపాదకీయం

## పీకే జీరో నుంచి హీరో కాగలడా

అధునాతన సామాజిక మాధ్యమాల యుగం మనది. మేధాపరమైన చర్చకంటే- ఒక చిన్న, పదునైన సౌండ్‌బైట్ అత్యంత ప్రభావశీలంగా ఉంటుంది. కనుకనే బిహార్‌లో ఓట్ల లెక్కింపు రోజున, సంచలనాత్మక ఫలితాలపై నా వార్తా వ్యాఖ్య ప్రారంభమవనున్నదని సూచిస్తూ నేను చేసిన ఒక వ్యాఖ్యకు సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి వెన్వెంటనే వైరల్ అయింది. బిహార్ ప్రజాస్వామ్య పోరులో హీరోగా ప్రభవించవలసిన జన్‌సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ జీరోగా ఉండిపోయాడనేదే నేను చేసిన వ్యాఖ్య. అవును, ఆ వ్యూహ శూరుడు విజయ శూన్యుడుగా మిగిలిపోయాడు మరి. 2014 సార్వత్రక ఎన్నికలలో నరేంద్ర మోదీ ప్రచార వ్యూహాలను రచించి, పీకేగా భారతీయ జనతా పార్టీ శ్రేణులలో ఆదరాభిమానాలు పొందిన ప్రతిభాశాలి ప్రశాంత్ కిశోర్. మోదీ కొలువును వీడి, సొంత మార్గంలో ముందుకు సాగిన అదే పీకే, బిహార్‌లో తనకొక రాజకీయ భవిష్యత్తును నిర్మించుకునేందుకు తొలిసారి ప్రయత్నించి, ఘోరంగా విఫలమవడం బీజేపీ శ్రేణులను అమితంగా ఆనందభరితులను చేసింది. అదలావుంచితే పీకే పరాజయంపై నా వ్యాఖ్య ఆయన మద్దతుదారులకు ఏ మాత్రమూ నచ్చలేదు. నాపై కొండెత్తున మండిపడ్డారు. నేనా వ్యాఖ్యను ఎటువంటి దురుద్దేశంతోనూ చేయలేదు. ఇది స్పష్టం. పీకే అభిమానులు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు. వివిధ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించి, వాటి విజయాలకు కారకుడైన ఈ ప్రతిభాశాలి, రాజకీయ నాయకుడుగా పరిణమించిన తరువాత ఆయన భవిష్యత్తుపై మీడియాలో అనేక ఊహాగానాలు సాగాయి. అంతిమంగా బిహార్ ఓటర్లు తమ తీర్పు చెప్పారు: జన్‌సురాజ్ పార్టీ ఒక్క సీటూ గెలుచుకోలేదు. కేవలం 3.4 శాతం ఓట్లు మాత్రమే కైవసం చేసుకోగలిగింది. ఈ నేపథ్యంలో అడగవలసిన సమంజసమైన ప్రశ్న: ఎన్నికల రాజకీయాలలో ఆయనకు తొట్టతొలుతనే విజయం ఎందుకు లభించలేదు? రాజకీయ నాయకుడుగా భవిష్యత్తు లేని వ్యక్తి అని పీకే గురించి ఒక నిశ్చిత అభిప్రాయానికి రావడం సరైన విషయమేనా? మన దేశంలో శీఘ్రంగా అధికారానికి రాగల ఒక కొత్త రాజకీయ పార్టీని నెలకొల్పడమనేది చాలా కష్టం. ఇటీవలి కాలంలో అటువంటి సాఫల్యాన్ని సాధించిన అసాధ్యుడు అరవింద్ కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీని ప్రారంభించిన కొద్ది నెలల్లోనే ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారు. ఆ తరువాత పంజాబ్‌లో సైతం తన పార్టీకి అధికారాన్ని సాధించగలిగారు. 'అవినీతిపై భారత్ పోరు' ఉద్యమంలో కీలక పాత్ర వహించడం ద్వారా ఆమ్‌ఆద్మీ పార్టీ ఢిల్లీలో అధికారాన్ని సాధించుకున్నది. పంజాబ్‌లో అకాలీదళ్ - బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనపై తీవ్ర అసంతృప్తికి లోనైన సిక్కు ఓటర్లు ఆమ్‌ఆద్మీ పార్టీకి పట్టంగట్టారు. పంజాబ్‌లో అధికారానికి వచ్చే నాటికే ఆమ్‌ఆద్మీ పార్టీ యశో కాంతులు మసకబారాయి. మరిన్ని రాష్ట్రాలలో ఆ పార్టీ విస్తరణ, అధికార సాధన అసాధ్యమైపోయింది. గత శతాబ్ది తుది దశకాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.టి రామారావు అనితర సాధ్యమైన రాజకీయ చరిత్ర సృష్టించారు. అదే కాలంలో అసోంలో వలసకారుల వ్యతిరేక ఉద్యమం నిర్వహించిన విద్యార్థులు 'అసోం గణ పరిషత్' అనే రాజకీయ పార్టీని స్థాపించి అధికారానికి వచ్చారు. అయితే వారి అధికార వెలుగులు ఎంతో కాలం ప్రకాశించలేదు. ఆ తరహా విజయాలు సాధించడం ప్రశాంత్ కిశోర్‌కు అసాధ్యం. ఎందుకని? సామాజిక జీవితంలోను, రాజకీయ వ్యవహారాలలోను కుల అనుబంధాలే ప్రథమ గణ్యత పొందే బిహార్ ఆయన రాజకీయ కర్మక్షేత్రం కావడమే. 2024లో గాంధీ జయంతి రోజున జన్‌సురాజ్ పార్టీని నెలకొల్పిన క్షణం నుంచి 2025 అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసే దాకా ప్రశాంత్ కిశోర్ ప్రజల మధ్యే ఉంటూ వచ్చారు. బిహార్ నలుమూలలా పల్లె పల్లెనూ ఆయన సందర్శించారు. ప్రజలతో సంభాషిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వాటినెలా పరిష్కరిస్తుందో ఓటర్లకు ఓర్పుతో, నేర్పుగా వివరించారు. సకల సామాజిక వర్గాలకు ఆమోదయోగ్యమయ్యే రీతిలో జన్‌సురాజ్‌ను నిర్మించేందుకు ప్రాధాన్యమిచ్చారు. నిజానికి ఆయన రాజకీయ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించే వృత్తిలోనే కొనసాగి ఉంటే మరింతగా కోటీశ్వరుడు అయివుండేవారు. అయినా రాజకీయాలలోకి ప్రవేశించారు. వ్యక్తిగత ఆకాంక్ష, విజయగర్వాతిశయం, చిక్కులను ఎదుర్కొనే తెగువ.. కారణం ఏదైతేనేమి పీకే రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అదీ ఒక అసాధారణ మార్గంలో. ఎనలేని ఆత్మవిశ్వాసంతో 'జన్‌సురాజ్'ను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సాహసించారు. ఎంతో శ్రమించారు. ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా సముపార్జించుకున్నారు. ప్చ్.. వాటిని ఓట్లుగా మార్చుకోవడంలో విఫలమయ్యారు. ఓట్లు డిజిటల్ విశ్వం నుంచి ఊడిపడవు. వీధులలో విశ్వసనీయత పొందితేనే అవి లభ్యమవుతాయి. అందుకు ప్రజల నమ్మకం పొందాలి. బహుజన్ సమాజ్ పార్టీని నెలకొల్పిన కాన్షీరామ్ శక్తిమంతుడు అయినప్పటికీ దేశ రాజకీయాలపై తనదైన ముద్ర వేసేందుకు ఆయనకు చాలా కాలం పట్టింది. ఆయన ఒకసారి సుప్రసిద్ధంగా ఇలా చెప్పారు: 'మొదటి ఎన్నికను ఓడిపోవడానికి పోరాడాను, ఇతరులను ఓడించడానికి రెండోదాన్ని పోరాడాను, మూడోది విజయం సాధించేందుకు పోరాడాను'. మంచి రోజుల్లోను, చెడ్డ రోజుల్లోను ఒక రాజకీయ పార్టీని నడిపే కష్టతరమైన కర్తవ్యాన్ని ఎలా నిర్వహించాలన్నదే కాన్షీరామ్ మాటల సారాంశం. బీఎస్పీ వ్యవస్థాపకుడు అభివృద్ధిపరిచిన కులాధారిత ప్రజాసమీకరణ వ్యూహాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నించారు. అందుకు సామాజిక మాధ్యమాల్లో భారీ స్థాయిలో ప్రచారం చేయడం ద్వారా ఓటర్ల మద్దతును, ముఖ్యంగా బిహార్ సమాజంలో అత్యధిక సంఖ్యలో ఉన్న యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు పీకే ప్రయత్నించారు. ప్రశాంత్ కిశోర్ రాజకీయాల పట్ల అశేష జనులు ఆకర్షితులయ్యారు,

# కాంతులీనిన కార్తీక దీపాలు...!

### - భక్తి పారావశ్యంతో నిండిన పంచారామం





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కోటి దీపాల కాంతిలో దేదీప్యమానంగా పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయం వెలిగిపోయింది. కార్తీక మాసం ముగింపు రోజైన అమావాస్య రోజైన గురువారం సాయంత్రం పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో కోటి కార్తీక దీప అలంకరణ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. భీమేశ్వర స్వామికి, బాలా త్రిపుర సుందరి అమ్మ వార్లకు మధ్యాహ్నం మూడు గంటల నుంచి తొలుత పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలం కరణలో ఉంచారు. అనంతరం ఆలయ దీపారాధన కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు కోటి దీపాలను వెలిగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దానితో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆలయంలో స్వామివారి దర్శనం అనంతరం ఆల యాల ప్రాంగణాల్లో వేచి ఉన్న భక్తులు ఒక్కసారిగా నూనె దీపాలను వెలిగించి కార్తీక మాస ముగింపు పూజలను చేపట్టారు. ఒక ప్రక్క వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, మరోపక్క లక్షలాదిగా ఏర్పాటు చేసిన నూనె దీపాలతో భీమేశ్వరాలయ ప్రాంగణాలన్నీ, ఆలయ పరిసర ప్రాంతాలన్నీ వెలుగులతో నిండిపోయాయి. ఈ సన్నివేశాలతో కార్తీక మాసంలో ఉన్న భక్తుల పారవస్యం కొట్టొచ్చినట్టు కనబడింది. అయితే దీపారాధన అనంతరం ఆలయంలో చేరిన వేలాది మంది భక్తులు ఒకేసారిగా బయటకు వెళ్లేందుకు ప్రయత్నించగా ఆలయ ప్రధాన



ద్వారాలు వద్ద ఇబ్బందులు తలెత్తాయి. దానితో పెద్దాపురం డి.ఎస్.పి డి శ్రీహరిరాజు పర్యవేక్షణలో స్థానిక సీఐ ఏ కృష్ణ భగవాన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన పోలీసు బందోబస్తు సిబ్బంది ఎంతో కష్టపడి భక్తులను క్రమపద్ధతిలో బయటకు పంపించేందుకు సేవలు అందించారు. అలాగే ఆలయ కార్య నిర్వహణ అధికారి బళ్ళ నీలకంఠం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్, ఆలయ ధర్మకర్తలు, దీపారాధన కమిటీ సభ్యులు భక్తులకు సేవలు అందించడంలో ఎంతో కష్టపడ్డారు. అయితే ఆలయం నుంచి బయటకు వెళ్లే భక్తుల హడావిడి రాత్రి 9 గంటల వరకు కొనసాగింది. భక్తుల రాకపోకల కారణంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవకుండా పోలీస్ సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# చోరీ కేసులో యువకుడు అరెస్ట్

### - రూ. 3.60 లక్షలు నగదు, మోటారు సైకిల్ స్వాధీనం




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలోని టెలికం కాలనీలో ఉపా ధ్యాయులు పెంకె సింహాచలం గృహంలో ఈనెల 10వ తేదీన జరిగిన చోరీ కేసులు నిందుతుని పోలీ సులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు పెద్దాపురం పోలీస్ స్టేషన్లో గురువారం నిందితునితో డీఎస్పీ శ్రీహరి రాజు చోరీ వివరాలు వెల్లడించారు. ఉపాధ్యాయులు సింహాచలం తమ కుమార్తె వివాహ నిమిత్తం ఇంట్లో ఉంచుకున్న 6 లక్షల రూపాయలు చోరీకి గురైనట్టు పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. దానితో కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ శంకర్, ఎస్సై మౌనిక తమ సిబ్బందితో దర్యాప్తు ప్రారంభించారన్నారు. యజమానులు ఇంట్లో లేని సమయం చూసుకుని ఈ చోరీకి పాల్పాడగా చోరీ జరిగిన గృహాన్ని పరిశీలించి లభించిన సాక్షాలు, ఆధారాలతో ముద్దాయి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. దీనిలో భాగంగా ఈనెల 19వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో పెద్దాపురం – సామర్లకోట రోడ్డులో ఉన్న అయోధ్య ఆలయం గ్రౌండ్ లే అవుట్ వద్ద ముద్దాయి ఎర్రంశెట్టి చరణ్ విగ్నేష్ (23) అనే యువకుని సర్కిల్ ఇన్స్పెక్టర్ అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ. 3.60 నగదు, ఒక సెల్ ఫోన్, హొండా యాక్టివా బైక్‌ను దొంగతనానికి ఉపయోగించిన ఇనుప రాడ్డును స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ముద్దాయిని రిమాండ్ కు తరలిస్తున్నామని డిఎస్పి శ్రీహరి రాజు వెల్లడించారు. కాగా ఈ కేసును సేదించిన సిఐ, ఎస్ఐ, స్టేషన్ సిబ్బందిని డిఎస్పీ అభినందించారు.

# వేళంగిలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు

### - విజేతలకు బహుమతుల ప్రదానం





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం వేళంగి జాతీయ గ్రంథాలయ వారోత్సవాల 58వ వార్షికోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. గ్రంథాలయ అధికారి పాట్నీడి వెంకటరంగయ్య ఆధ్వర్యంలో వేళంగి గ్రాడ్యుయేట్స్ యూత్ సహకారంతో గ్రంథాలయ ప్రాంగణంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ వార్షికోత్సవలో వ్యాసరచన, వ్యక్తిత్వ వికాసం, చిత్రలేఖనం పోటీలలో విజేతలను గ్రామ పెద్దల చేతుల మీదుగా సన్మానించి బహుమతులు అందజేశారు. మెర్ల కృష్ణ ప్రసాద్ ఐదుగురి విజేతలకు మెరిట్, ఒక్కరికి రూ. 500 చొప్పున మొత్తం రూ. 2,000 నగదు ప్రోత్సాహకాలను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆఫ్ బొండా అధినేత బొండా వెంకన్నారావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.త్రిమూర్తులు, గ్రామ పెద్దలు మేడిశెట్టి పట్టాభి, కొండేపూడి రాంబాబు, ఖండవల్లి గుణ, కనకాల శ్రీనివాస్, చెక్క నూకరాజు, ఉపాధ్యాయులు ఎం.ఎస్.ఎన్. మూర్తి, అప్పారావు, దుర్గ మల్లేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, వేళంగి గ్రాడ్యుయేట్స్ యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సింగపూర్ విద్యా అధ్యయన యాత్రకు ఉపాధ్యాయుడు బాలు

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** 2025–26 విద్యా సంవత్సరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న తొట్టంబేడు మండలంలోని దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కయ్యూరు బాల సుబ్రమణ్యంను రాష్ట్ర పరిశోధన శిక్షణా మండలి (ఎస్.సి.ఇ.ఆర్.టి) రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ తరపున విద్యా అధ్యయన యాత్రకి సింగపూర్‌కి పంపిస్తున్నట్టు విద్యాభవన్ విజయవాడ కార్యాలయం నుండి సమాచారాన్ని అందించారు. ఈ నెల 27 నుండి డిసెంబర్ 2వ తేది వరకు వారం రోజులుపాటు సింగపూర్‌లో విద్యాశాలలను సందర్శించి అక్కడి విద్యా సంస్కరణల స్థితిగతులపై అధ్యయనం చేసి రాష్ట్ర విద్యా శాఖకు ఒక నివేదికను ఇవ్వనున్నారు. సింగపూర్ అధ్యయన యాత్రకి ఆహ్వానం రావడం పట్ల బాలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సహచర ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు బాలుకి అభినందనలు తెలిపారు.

# రూ.34.60 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

### -సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కి మోసపోయానని తెలిసి పోలీసులను ఆశ్రయించిన మాజీ ఎంఈఓ




**అమలాపురం, (రాజధాని వార్తలు):** మీ ఆధార్ నెంబర్ ఆధారంగా రూ.3 కోట్లకు పైన లావాదేవీలు జరిగాయని రూ 70 లక్షలు చెల్లిస్తే కేసు లేకుండా చేస్తామని లేకపోతే అక్రమ లావాదే వీలు నిర్వహించారని మీపై కేసులు నమోదు చేస్తామని సైబర్ నేరగాళ్లు బెదిరించడంతో మాజీ ఎంఈఓ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి రూ 34.60 కోట్లు చెల్లించిన వదంతం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మాజీ ఎంఈఓ బొజ్జా రమణశ్రీకి సైబర్ నేరగాళ్ల ఫోన్ చేసి మీ ఆధార్ ద్వారా రూ.3 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని మీపై అక్రమ లావాదేవీలు నిర్వహించినందుకు కేసు నమోదు చేస్తామని కేసు లేకుండా మాఫీ చేయాలంటే రూ.70 లక్షలు ఇవ్వా లని సైబర్ నేరగాళ్లు వాట్సాప్ కాల్‌లో బెదిరించారు. దీంతో భయపడిన రమణశ్రీ విడతల వారీగా రూ.34.60 లక్షలు వారికి ముట్టజెప్పాడు. అనుమానం వచ్చి ఆరా తీశాక మోసపోయానని గ్రహించిన రమణశ్రీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# అమలాపురం అభివృద్ధికి మరిన్ని నిధులివ్వండి

### - మున్సిపల్ శాఖ మంత్రి నారాయణని కోరిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మున్సిపాలిటీలో డ్రైన్‌లు, రోడ్ల అభివృద్ధి వంటి మౌలిక వసతులు ఏర్పాటుకు మరిన్ని ప్రత్యేక నిధులు సమకూర్చాలని అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను కోరారు. విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం మంత్రి నారాయణను కలిసి అమలాపురం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రావాలని ఎమ్మెల్యే ఆనందరావు ఆహ్వానించారు. ఎమ్మెల్యే ఆనందరావు కోరిక మేరకు డిసెంబర్ నెలలో అమలాపురం వస్తానని నారాయణ హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. అమలాపురం పట్టణంలో నిర్మించిన ఈదరపల్లి వంతెనకు అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని జనవరి ఒకటో తేదీన రోడ్డు ప్రారంభిస్తామని మంత్రికి ఎమ్మెల్యే వివరించారు. అమలాపురం పట్టణ అభివృద్ధిలో సహకారం అందించాలని మంత్రిని ఎమ్మెల్యే ఆనందరావు కోరారు.

# కరపలో జాతీయ గ్రంథాలయ 58వ వారోత్సవాల ముగింపు

### - విజేత విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం



**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రం కరప గ్రంథాలయ శాఖలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, చిత్రలేఖనం తదితర పోటీల్లో విజేతలైన 12 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్. రాజరాజేశ్వరి, ఉపాధ్యాయులు భారతీ, గోపి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి యూ.నిర్మలాదేవి, సిబ్బంది శివరామకృష్ణ, త్రిమూర్తులు, మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, రీడర్స్ రవి వర్మ, ఇంచార్జ్ లైబ్రేరియన్ పాట్నీడి వెంకటరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమల్ 30 ఏళ్ల డ్రీమ్ వీఎఫ్ఎక్స్‌తో నెరవేరబోతుందా?



సినిమా ఇండస్ట్రీలో ప్రతి హీరోకు, దర్శకుడికి, నిర్మాతకు ఇతర సాంకేతిక నిపుణులు, నటీనటులకు ఏదో ఒక డ్రీమ్ ప్రాజెక్ట్ అనేది ఉంటుంది. ప్రతి నటీ నటుడు ఏదో ఒక రోజు ఆ రోల్‌లో నేను కనిపించాలని, ఒక దర్శకుడు ఏదో ఒక రోజు ఫలానా సబ్జెక్ట్‌తో సినిమాను తీయాలని కోరుకోవడం చాలా కామన్ విషయం. అయితే చాలా మంది తమ డ్రీమ్ ప్రాజెక్ట్‌లను చేయలేరు. చాలా అరుదుగా మాత్రమే డ్రీమ్ ప్రాజెక్ట్‌లు అనేవి చేయడం జరుగుతుంది. రాజమౌళి డ్రీమ్ ప్రాజెక్ట్ అనగానే అందరూ మహాభారతం అంటారు. ఆయన ఎన్నో సార్లు తాను మహాభారతం తీస్తాను అంటూ ప్రకటించాడు. అలాగే యూనివర్శల్ స్టార్ కమల్ హాసన్ డ్రీమ్ ప్రాజెక్ట్ అనగానే ఆయన అభిమానులతో పాటు, ఇండస్ట్రీ వర్గాల వారు చెప్పే పేరు మరుధనాయగం. ఈ ప్రాజెక్ట్‌ను కమల్ హాసన్ చేయాలని నాలుగు దశాబ్దాలుగా కోరుకుంటున్నాడట. కమల్ హాసన్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన మరుధనాయగంను 1996లో ప్రారంభించాడు. అప్పట్లో సౌత్ ఇండియన్ సినిమాల బడ్జెట్ రూ.10 నుంచి రూ.20 కోట్లు ఉండేది. రూ.20 కోట్లతో సినిమా తీస్తే అది భారీ బడ్జెట్ సినిమాగా చెప్పుకునే వారు. అలాంటి సమయంలో కమల్ హాసన్ తన స్వీయ దర్శకత్వంలో మరుధనాయగం సినిమాను ఏకంగా రూ.50 కోట్ల బడ్జెట్‌తో మొదలు పెట్టాడు. దాదాపు ఏడాదిన్నర పాటు సినిమాపై వర్క్ చేశాడు. టెస్ట్ షూట్ చేశాడు, కొన్ని రియల్ లొకేషన్స్‌లో షూట్ చేశాడు, యాక్షన్ సీన్స్‌తో పాటు చాలా ఖర్చు పెట్టి సినిమాను కొంత మేరకు షూట్ చేశాడు. అందుకు గాను దాదాపుగా రూ.5 కోట్లకు పైగా ఖర్చు చేశాడని అంటారు. కొన్నాళ్ల తర్వాత సినిమాను పక్కన పెట్టాల్సి వచ్చింది. ఆర్థిక పరమైన ఇబ్బందుల కారణంగా సినిమాను ఆపేస్తున్నట్లుగా తమిళ మీడియాలో ప్రముఖంగా కథనాలు వచ్చాయి. మరుధనాయగం సినిమాకు సంబంధించి అప్పుడప్పుడు కమల్ హాసన్ మాట్లాడటం మనం చూస్తూనే ఉంటాం. అప్పట్లో తీసిన సీన్స్ ఇప్పటికీ ఆయన వద్ద భద్రంగా ఉన్నాయని అంటారు. ఎప్పటికి అయినా కమల్ దాన్ని పూర్తి చేయాలని భావిస్తున్నాడు. అప్పట్లోనే రూ.50 కోట్ల బడ్జెట్ అయితే ఇప్పుడు కచ్చితంగా రూ.500 కోట్లకు పైగా బడ్జెట్ అయ్యే అవకాశం ఉంటుంది. కమల్ హాసన్‌పై ఇప్పుడు రూ.500 కోట్ల బడ్జెట్ సాధ్యమా అంటే కచ్చితంగా రిస్క్ అనే వారు చాలా మంది ఉన్నారు. అయితే కమల్‌కి ఉన్న స్టామినాతో వందల కోట్ల వసూళ్లు ఇప్పటికీ రాబట్టగలడు అనేది వాస్తవం. అందుకే ఇప్పటికీ కమల్ ఫ్యాన్స్ మరుధనాయగం సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. ఏదో ఒక సమయంలో కచ్చితంగా సినిమా పట్టాలెక్కుతోంది అనే నమ్మకంతో ఉన్నారు. తాజాగా కమల్ హాసన్ నుంచి వచ్చిన స్పందన చూస్తూ ఉంటే ఎదురు చూపులకు తెర పడే అవకాశం కనిపిస్తుంది. దాదాపుగా 30 ఏళ్ల క్రితం పక్కన పెట్టిన మరుధనాయగం సినిమా మళ్లీ పట్టాలెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే గతంలో అనుకున్నట్లుగా కాకుండా ఏఐ టెక్నాలజీతో ఈ సినిమాను పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వీఎఫ్ఎక్స్‌ను ఉపయోగించుకుని కమల్ హాసన్ అనుకున్న బడ్జెట్‌లో కేవలం 25 శాతం బడ్జెట్‌తో మరుధనాయగం సినిమాను పూర్తి చేసే అవకాశాలు ఉంటాయి అనేది కొందరి అభిప్రాయం. కమల్ వద్దకు ఆ ప్రస్థావన వచ్చిందని, కొన్ని వీఎఫ్ఎక్స్ కంపెనీలు ఇప్పటికే కమల్‌ను ఆ దిశగా సంప్రదించాయి అంటూ ప్రచారం జరుగుతోంది. కమల్ మరుధనాయగం సినిమా మళ్లీ మొదలు పెట్టాలని భావిస్తున్నట్లు చెప్పినప్పటికీ, అది ఏ విధంగా అనే విషయంలో క్లారిటీ లేదు. దాంతో కమల్ ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఈ సినిమాను పూర్తి చేస్తే ఎంతో మంది దర్శకులకు కమల్ మార్గదర్శంగా నిలుస్తాడనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# దేవుడికి లేని బాధ మీకెందుకు? రాజమౌళి కోసం ఆర్‌జివి లాజిక్స్



'వారణాసి' సినిమా ఈవెంట్‌లో రాజమౌళి చేసిన వ్యాఖ్యలు, దానికి హిందూ సంఘాల నుంచి వస్తున్న నిరసనలపై వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తనదైన శైలిలో స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఆయన చేసిన వరుస ట్వీట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. రాజమౌళి నాస్తికత్వాన్ని సమర్థిస్తూ, ఆయన్ని విమర్శించే వారికి ఆర్‌జివి కౌంటర్ ఇచ్చారు. వర్మ తన ట్వీట్‌లో, "రాజమౌళి నాస్తికుడు అని తెలిసినా ఆయనపై విషం కక్కడం సరికాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం దేవుడిని నమ్మకపోవడం నేరం కాదు. నమ్మే హక్కు మీకు ఎంత ఉందో, నమ్మకపోవడానికి ఆయనకు అంతే హక్కు ఉంది" అని పేర్కొన్నారు. రాజమౌళి వ్యక్తిగత నమ్మకాలను ప్రశ్నించే అర్హత ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. "దేవుడిని నమ్మనప్పుడు సినిమాల్లో దేవుడిని ఎందుకు చూపిస్తున్నాడు?" అని ప్రశ్నించే వారికి వర్మ తనదైన లాజిక్‌తో సమాధానం ఇచ్చారు. "గ్యాంగ్ స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్ స్టర్ అవ్వాలా? హారర్ సినిమా తీయాలంటే దెయ్యం అవ్వాలా?" అని ఎద్దేవా చేశారు. సినిమా అనేది ఒక క్రియేటివ్ ప్రాసెస్ అని, దానికి వ్యక్తిగత నమ్మకాలకు సంబంధం లేదని వర్మ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, రాజమౌళికి దక్కిన సక్సెస్ గురించి కూడా వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "రాజమౌళి దేవుడిని నమ్మకపోయినా, దేవుడు అతనికి 100 రెట్లు ఎక్కువ సక్సెస్, డబ్బు, కీర్తిని ఇచ్చాడు. చాలామంది భక్తులకు వంద జన్మలెత్తినా దక్కని భాగ్యం ఆయనకు దక్కింది" అని అన్నారు. దీన్ని బట్టి దేవుడికి నాస్తికులంటే ఇష్టమా? లేక దేవుడు ఇవన్నీ పట్టించుకోడా? అని వర్మ సెటైరికల్‌గా ప్రశ్నించారు. రాజమౌళి నాస్తికత్వం దేవుడిని తగ్గించదని, కానీ నమ్మకం లేని వారిని చూసి భయపడే భక్తుల అభద్రతా భావాన్ని బయటపెడుతుందని వర్మ విశ్లేషించారు. "దేవుడు క్షేమంగానే ఉన్నాడు, రాజమౌళి కూడా క్షేమంగానే ఉన్నాడు. మధ్యలో అనవసరంగా బాధపడేది కేవలం అర్థం చేసుకోలేని వాళ్ళు మాత్రమే" అని చురకలు అంటించారు. చివరగా, 'వారణాసి' సినిమాతో రాజమౌళి బ్యాంక్ బ్యాలెన్స్ ఇంకా పెరుగుతుందని, అసూయపడే వాళ్ళు ఏడుస్తూనే ఉంటారని వర్మ ముగించారు. ఈ మొత్తం గొడవ వెనుక భక్తి ముసుగులో ఉన్న అసూయ దాగి ఉందని ఆయన తేల్చిచెప్పారు. అలాగే చివరలో "జై హనుమాన్" అంటూ ట్వీట్‌ని ముగించడం మరో షాకింగ్ పాయింట్. మరి దీనికి ఎవరైనా ధీటుగా సమాధానం ఇస్తారేమో చూడాలి.

# సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..?



డీజే టిల్లులో హీరోగా చేసి సూపర్ హిట్ కొట్టిన సిద్ధు జొన్నలగడ్డ జర్నీ ఏమి సాఫీగా జరగలేదు. ముందు చిన్న చిన్న రోల్స్ చేసుకుంటూ వచ్చి సైడ్ రోల్స్ నుంచి విలన్ రోల్స్ అలా లీడింగ్ యాక్టర్ గా ప్రమోట్ అయ్యాడు. కృష్ణ అండ్ హిస్ లీల సినిమా ఓటీటీ రిలీజ్ అయ్యి సిద్ధుకి మంచి పాపులారిటీ తెచ్చింది. ఇక డీజే టిల్లుతో అతని క్యారెక్టరైజేషన్ అతని పంచుల ప్రవాహం నెక్స్ట్ లెవెల్ అనిపించింది. టిల్లు బోయ్‌గా ఆడియన్స్‌లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సిద్ధు. ఆ సినిమా ఇచ్చిన బ్రేక్‌తో టిల్లు స్క్వేర్ చేసి ఆ సినిమాతో కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు సిద్ధు. కెరీర్‌లో 100 కోట్ల సినిమా పడితే.. కెరీర్‌లో 100 కోట్ల సినిమా పడితే ఆ హీరో జోష్ ఎలా ఉంటుందో తెలుసు కదా.. అలానే సిద్ధు టిల్లు స్క్వేర్‌తో తన మాస్ స్టామినా చూపించాడు. ఐతే ఆ తర్వాత మాత్రం అతని సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. జాక్ డిజాస్టర్ కాగా రీసెంట్‌గా రిలీజైన తెలుసు కదా మిశ్రమ స్పందనతో సరిపెట్టుకుంది. థియేట్రికల్ రిలీజ్‌లో సినిమా కొంతమంది బాగుందని అనగా.. మరికొంత మంది పెదవి విరిచారు. ఐతే రీసెంట్‌గా డిజిటల్ రిలీజ్ తర్వాత కూడా సినిమాకు అదే రేంజ్ రెస్పాన్స్ వచ్చింది. తెలుసు కదా సినిమాలో సిద్ధు రోల్ నిజంగానే టిపికల్‌గా అనిపిస్తుంది. ఐతే డీజే టిల్లు అదే ఆడియన్స్ అంతా టిల్లు రోల్‌ని బాగా ఇష్టపడి ఆ తర్వాత అతను చేస్తున్న ఏ పాత్ర అయినా దాంతో పోల్చుకుంటున్నారు. అక్కడ రిజల్ట్ తేడా కొట్టేస్తుంది. తెలుసు కదా సినిమా సిద్ధు కాబట్టే డేర్ చేశాడన్న కామెంట్ ఉంది. ఐతే ఆడియన్స్ అతని నుంచి ఇంకా ఏదో ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అతని మీద ఉన్న ఈ ఇష్టమే అతన్ని సాదాసీదా పాత్రల్లో చూడలేకపోతున్నారు అనేలా ఉంది. అందుకే సిద్ధు కూడా నెక్స్ట్ రాబోతున్న సినిమాలతో డీజే టిల్లు కాదు అంతకుమించిన ఎంటర్టైన్మెంట్ ఇచ్చేందుకు రెడీ అనేలా ఉన్నాడు. బడాస్‌తో పాటు మరో ప్రాజెక్ట్ సిద్ధు చేస్తున్నాడు ఈ రెండు సినిమాలు సిద్ధు ని ఇష్టపడే ఆడియన్స్‌కి ఫుల్ ఫీస్ట్ అందిస్తుందని టాక్. మరి సిద్ధు జొన్నలగడ్డ నెక్స్ట్ సినిమాలైనా సూపర్ సక్సెస్ ఇస్తాయా లేదా అన్నది చూడాలి. సిద్ధు మాత్రం సక్సెస్‌తో ఉత్సాహాన్ని తెచ్చుకున్నా తన ఫెయిల్యూర్స్‌ని లెసన్స్‌గా తీసుకుంటూ నెక్స్ట్ సినిమాలకు ఎలా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయాలి.. సూపర్ హిట్ సినిమాలు ఎలా అందించాలనే విషయం మీద గట్టి ఎఫర్ట్ పెట్టేస్తున్నాడని అర్థమవుతుంది.

# రామ్ ఎనర్జీపై భాగ్యశ్రీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్..!



ఎనర్జిటిక్ స్టార్ రామ్, భాగ్యశ్రీ బోర్స్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను మహేష్ బాబు పి డైరెక్ట్ చేశాడు. ఈ నెల 27న రిలీజ్ కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కూడా ఇంపార్టెంట్ రోల్‌లో నటిస్తున్నారు. సినిమాలో ఆయన రోల్ కూడా అదిరిపోతుందని టాక్. ఇక సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరోయిన్ భాగ్యశ్రీ బోర్స్ ఆంధ్రా కింగ్ తాలూకా వర్కింగ్ ఎక్స్ పీరియన్స్ ఇంకా సినిమా హీరో రామ్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. సినిమా గురించి భాగ్యశ్రీ మాట్లాడుతూ.. ఈ సినిమాలో లవ్ స్టోరీ చాలా బాగుంటుందని అన్నారు. ఎమోషన్స్ అందరికీ ఆకట్టుకుంటాయని భాగ్యశ్రీ బోర్స్ చెప్పారు. ఈ సినిమాలో తానొక కాలేజ్ గోయింగ్ అమ్మాయిగా కనిపిస్తాను. రామ్ తో ప్రేమలో పడే కథ ఇది అని అన్నారు. ఇక రామ్ ఎనర్జీ గురించి చెబుతూ ఆయన ఎనర్జిటిక్ యాక్టర్, ఆయన ఎనర్జీని మ్యాచ్ చేయడం కష్టం. సినిమాలో లవ్ సీన్స్, డైలాగ్స్ చాలా బాగుంటాయని అన్నారు. ఈ సినిమా ఫ్యాన్స్ ఎమోషన్స్ గురించి చెబుతుంది. డైరెక్టర్ మహేష్ ఎంతో అద్భుతంగా ఈ సినిమా రాసుకున్నారని అన్నారు. ఇక నిర్మాత మైత్రి మూవీ మేకర్స్ సినిమాపై ఉన్న ప్యాషన్‌తో పాటు ఆడియన్స్‌కి ఒక మంచి సినిమా అనుభవం ఇవ్వాలని చూస్తున్నారని భాగ్యశ్రీ చెప్పారు. ఆమె నటనకు మంచి మార్కులు పడ్డా కూడా.. టాలీవుడ్‌కి మిస్టర్ బచ్చన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన భాగ్యశ్రీ బోర్స్ కెరీర్‌లో ఇప్పటివరకు ఒక సూపర్ హిట్ కొట్టలేదు. రీసెంట్‌గా కాంత సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డా కూడా ఆ సినిమా కూడా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు. ఐతే ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో మాత్రం భాగ్యశ్రీ పక్కా హిట్ కొట్టేస్తాననే నమ్మకంగా చెబుతుంది. ఆల్రెడీ ఆంధ్రా కింగ్ తాలూకా ఆడియన్స్‌లో మంచి బజ్ క్రియేట్ చేసింది.

ప్రమోషన్స్‌లో కూడా ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. వివేక్ మెర్విన్ ఇచ్చిన సాంగ్స్ కూడా హిట్ అయ్యాయి కాబట్టి రామ్ భాగ్యశ్రీ కలిసి చేసిన ఆంధ్రా కింగ్ ఆడియన్స్‌ని నిజంగానే ఆకట్టుకుంటుందా లేదా అన్నది చూడాలి. భాగ్యశ్రీ మాత్రమే కాదు రామ్ కూడా ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని చూస్తున్నాడు. వరుస ఫ్లాపులతో కెరీర్ బ్యాడ్ ఫేజ్ కొనసాగిస్తున్న రామ్ ఆంధ్రా కింగ్‌తో ఫ్యాన్స్‌ని మెప్పించాలని చూస్తున్నాడు. భాగ్యశ్రీకి కూడా ఈ సినిమా బెస్ట్ హోప్‌గా మారింది.

# జీవితాంతం వెంట ఉండేది విజ్ఞానం మాత్రమే

## - గ్రంధాలయ వారోత్సవాల ముగింపులో డిసిసిబి చైర్మన్





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** మనిషి బాల్య దశ నుంచి వృద్ధాప్యం వరకు జీవితాంతం మనిషిని అంటిపెట్టుకొని ఉండేది ఒక్క విజ్ఞానం మాత్రమేనని, అలాంటి విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయ సేవలను ప్రతివారు ఉపయోగించుకోవాలని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) అన్నారు. సామర్లకోట శాఖ గ్రంథాలయ అధికారిణి బందుల రత్నమని ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్యలు విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ ఈ సందర్భంగా తుమ్మల బాబు మాట్లాడుతూ గ్రంథాలయాలకు వెళ్లి పుస్తక పఠనం చేయడం వలన, చిన్నతనం నుండి చదవడం, రాయడం గుర్తుంచుకుంటే అది వృద్ధాప్యం వరకు కూడా ఎంతో జ్ఞానవంతులగా ఉం చుతుందన్నారు. చిన్నతనంలో మంచి స్నేహితుడు ఉన్నప్పుడు వృద్ధాప్యం వరకు ఆ స్నేహం అలాగే ఉంటుందని, అలాగే బాల్యంలో ఏది చదువుతామో, ఏది రాస్తామో అది పెద్దవారు అయిన మర్చిపోమని, అటువంటి దేవాలయం అయిన ఈ గ్రంథాలయాలను మరచిపోకూడదన్నారు. పెద్ద పెద్ద మేధావులు, కవులు, రచయితలు, శాస్త్రవేత్తలు ఈ గ్రంథాలయాల ద్వారానే వారు ఉన్నత స్థితికి చేరుకోగలిగారన్నారు. కాగా సామర్లకోట శాఖా గ్రంధాలయానికి సొంత భవనం కోసం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇంకా విశిష్ట అతిధులు సామర్లకోట పురపాలక సంఘ కమిషనర్ శ్రీవిద్య మాట్లాడుతూ గ్రంథాలయాలు అనేకమంది జ్ఞానాన్ని పెంపొం దించుటకు సాధనాలన్నారు. పుస్తకాలు చదువుట వలన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతదేశానికి దశ దిశ నిర్ణయించే రాజ్యాంగాన్ని నిర్మించగలిగారన్నారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచి గ్రంథాలయంలో ఉన్న పుస్తకం చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ గ్రంథాలయాలకు సొంత భవనం కొరకు స్థలము ఏర్పాటుకు మున్సిపాలిటీ నుంచి తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు డిసిసిబి చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అందుగుల మణికుమారి, సామర్ల కోట తెలుగుదేశం పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు దొమ్మేటి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ బలుసు వాసు, జనసేన పార్టీ జిల్లా నాయకులు పిట్టా జానకి రామారావు, తెలుగు దేశం పార్టీ నాయకులు అందుగుల జార్జి చక్రవర్తి, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు గురు ప్రకాష్, ఆగ్నేయ, అక్కిరాజు పాఠశాల ఉపాధ్యాయులు బాలమురళీకృష్ణ, మణికంఠ శాఖ గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 35 కుటుంబాలకు ఫలసరుకులు అందజేత

**గుంటూరు, (రాజధాని వార్తలు):** శ్రీ సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం తుమ్మపూడి గ్రామంలోని శ్రీ సీతారామస్వామి వారి దేవస్థానంలో రామిరెడ్డి బలరామిరెడ్డి, రుక్మిణమ్మ, నాయుడు వెంకటరమణారెడ్డి, సరోజనమ్మల కుటుంబ సభ్యులు రామిరెడ్డి వేంకటరామిరెడ్డి, హైమావతమ్మ దంపతుల ఆర్థిక సౌజన్యంతో ఆర్థికంగా వెనుకబడిన 35 కుటుంబాలకు ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయల విలువ చేసే ఫలసరుకులు, కూరగాయలు, సంభావనలను ముఖ్య అతిధులు ఆలయ అర్చక స్వాములు శేషాచార్యులు, హరిబాబు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నారాయణం వేణుగోపాల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ విదేశాలలో ఉన్నప్పటికీ స్వదేశంపై, సనాతన ధర్మంపై ఉండే మమకారం, నమ్మకంతో హైందవ ధర్మాన్ని పరిరక్షిస్తూ ఆర్థికంగా వెనుకబడిన 35 కుటుంబాలకు ఫలసరుకులు, కూరగాయలు, సంభావనలను అందజేయడం చాలా సంతోషమని, ఇటువంటి కార్యక్రమాలతో



దాతలు జన్మను ధన్యం చేసుకుంటున్నారని అన్నారు. దాతలకు హృదయపూర్వక అభినందనలు, మంగళాశాసనములు అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు, ఆలయ అర్చక స్వామి తమిరిశ హరిబాబు, ప్రకాశం జిల్లా ప్రముఖ గ్రామీణ వైద్యులు డాక్టర్ దీవి శ్రీనివాస్, బిఎస్ఎఫ్ విశ్రాంత ఇన్స్ట్రక్టర్ ఎన్వీఎస్ శ్రీనివాస్, డాక్టర్ వైష్ణవి, రఘు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం

## - వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి వై.సి.పి అధినేత వై.యస్.జగన్మోహనరెడ్డి పిలుపు మేరకు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఆదేశాలను మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మాజీ తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మరియు వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష ఆధ్వర్యంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా కోటి సంతకాల జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వం మెడికల్ కాలేజీలను స్థాపిస్తే ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం దాన్ని మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ దీనివల్ల పేద ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు చాలా ఇబ్బంది పడతారని కాలేజీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున సంతకాల సేకరణ జరిగినది. ఈ కార్యక్రమంలో షేక్ మీర్జాన్ సాహెబ్,షేక్ కరీముల్లా, ఆసిఫ్, ఇలియాస్, జఫ్రుల్లా, లాల్ బాషా మరియు తదితరులు పాల్గొన్నారు.

# గవండ్ల వీధి, గణపతి నగర్‌లో ప్రజా ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ : మాజీ ఎమ్మెల్యే కలివేటి సంజీవయ్య

**సూళ్లూరుపేట, (రాజధాని వార్తలు):** సూళ్లూరుపేట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్న ఉమ్మడి కూటమి ప్రభుత్వంను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మీజూరు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సూళ్లూరుపేట లోని గణపతి నగర్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీలను ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రైవేట్‌పరం చేస్తుందని, ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని, కూటమి ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టడం తప్ప రాష్ట్ర అభివృద్ధి గాలికి వదిలేసారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి జరగలేదని, కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అవుతున్న కొత్త పింఛన్ ఒక్కటి కూడా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని





తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిల్ రెడ్డి, వైసిపి టౌన్ ప్రెసిడెంట్ కృపాకర్ రెడ్డి, అలవల సురేష్, వైస్ చైర్మన్ పోలూరు పద్మ మిల్టన్, సుబ్రహ్మణ్యం రెడ్డి, తుపాకుల ప్రసాద్, బందిలి మహేష్, విజయలక్ష్మి,జనార్ధన్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

## - నాలుగో వార్డ్ ఇంచార్జ్ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు బట్ట పాల్ విల్సన్
## - డిస్ట్రిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు బట్ట ప్రవళిక



**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాలెంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నాలుగో వార్డ్ ఇంచార్జ్ వైఎస్ ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు, బట్ట పాల్ విల్సన్, డిస్టిక్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు, ఎస్సీ సెల్ అధ్యక్షురాలు బట్ట ప్రవళిక ఆధ్వర్యంలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారం, మాకు అధినేత మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆదేశాలతో మరియు బుచ్చి టౌన్ అధ్యక్షుడు షేక్ షాహుల్, రూరల్ అధ్యక్షుడు చెర్లో సతీష్ రెడ్డి మరియు మా నాయకుడు కోడూరు మధుసూదన్ రెడ్డి సూచనలతో గురువారం బుచ్చిరెడ్డిపాలెం నాలుగో వార్డు నందు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై కోటి సంతకాల కార్యక్రమాన్ని విజయవంతం చేసాము. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బత్తిన శ్రీనివాసులు, పరి దయాకర్,



ధూపాటి మల్లి, సుధీర్, కుప్ప పవన్, నాగేంద్ర, అనిల్ మరియు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 8వ వక్ఫ్ బోర్డ్ సమావేశం

## - ప్రవేశపెట్టిన అజెండాలపై ఏకగ్రీవ తీర్మానం - రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ ఆస్తుల్లో 20 కోట్లకు పైగా మెగా డెవలప్మెంట్స్ - ప్రభుత్వం అనుమతి, సహకారంతో ముందుకు వెళ్తాం - షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విజయవాడలోని కాళేశ్వరరావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 8వ బోర్డ్ సమావేశం జరిగింది. ఇటీవల సౌదీ అరేబియాలో మృతి చెందిన 42 మందికి సంతాపంగా ప్రత్యేక దువా ప్రార్థన కార్యక్రమం నిర్వహించిన అనంతరం బోర్డ్ సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన అజెండాలపై ఏకగ్రీవ తీర్మానం చేసి, పలు మ్యానేజింగ్ కమిటీలు, ముతవల్లీలను నియమించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తుల్లో 20 కోట్లకు పైగా చేపట్టనున్న మెగా డెవలప్మెంట్ ప్లాన్స్‌ను ఎన్సీపీఈ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు వక్ఫ్ ప్రాపర్టీస్ యుటిలైజేషన్ ప్లాన్‌ను బోర్డ్ సభ్యులకు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పలు వక్ఫ్ స్థలాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు బోర్డు అంగీకరించిందని వాటికి సంబంధించి 20 కోట్లకు పైగా మెగా డెవలప్మెంట్ ప్లాన్స్ వివరాలను ఎన్సీపీఈ సంస్థ వారు వివరించారని తెలిపారు. సదరు ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ప్రభుత్వం అనుమతి, సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ ప్రణాళికలు అమల్లోకి వస్తే, వక్ఫ్ ఆదాయం గణనీయంగా పెరుగుతుందని, ముస్లిం సమాజం బాగుపడుతుందని తెలిపారు. ఒక వక్ఫ్ సంస్థ నిధులను రుణంగా తీసుకుని, మరొక వక్ఫ్ సంస్థ ఆస్తుల అభివృద్ధికి ఉపయోగించేలా తీర్మానించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వక్ఫ్ ఆస్తులను కాపాడుతూ వాటి ద్వారా సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులను చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసన మండలి సభ్యులు రుహుల్లా, శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ మొహమ్మద్ అలీ వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

# కౌన్సిల్లో 12 అజెండాలు ఏకగ్రీవం

## - మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి




**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ నందు 12 అజెండాలను కౌన్సిలర్స్ ఏకగ్రీవం ఆమోదించినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి పేర్కొన్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ సాధారణ సమావేశంలో మొత్తం 12 అజెండాలను ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ 12 అజెండాలను కౌన్సిలర్స్ అందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని చైర్ పర్సన్ తెలియజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీలో ఉండే డివైడర్ మీద ఎటువంటి ఫ్లెక్సీలు కట్టకూడదని, ఒకవేళ ఫ్లెక్సీలు కట్టాలనుకుంటే మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి చలానా కట్టాలని, అలా చలానా కట్టని నేపథ్యంలో డివైడర్ మీద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే కమిషనర్ భారీ జరిమానా విధిస్తారని, ఈ విషయాన్ని బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఉండే ప్రజలంతా కూడా అర్థం చేసుకోవాలని చైర్ పర్సన్ తెలియజేశారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదగా మలేదేవి కాలువ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫైర్ స్టేషన్ యొక్క భూమి పూజ, శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమం జరిగిందని తెలియజేశారు. దాదాపు 12 సంవత్సరాల క్రితమే ఈ బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీకి ఫైర్ స్టేషన్ మంజూరు అయిందని, ఈ ఫైర్ స్టేషన్ గురించి ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో, ఆ ఫైర్ స్టేషన్ అధికారులు మన వద్దకు వచ్చి, ఆ ఫైర్ స్టేషన్ యొక్క టైం అయిపోతుందని, అది మళ్ళీ వెనక్కి వెళ్ళిపోతుందని చెప్పడం జరిగిందని, వారు చెప్పిన వెంటనే ఈ సమస్యను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి దృష్టికి తీసుకెళ్లామని, వారు వెంటనే స్పందించి ఫైర్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, ఈ ఫైర్ స్టేషన్ మళ్లీ వెనక్కి పోనీయకుండా, ఫైర్ స్టేషన్ యొక్క పనులు వెంటనే ప్రారంభించాలని తెలియజేశారు. ఫైర్ స్టేషన్ యొక్క నిర్మాణం కొరకు ఈ డంపింగ్ యార్డ్ లో ఉన్నటువంటి చెత్తను పక్కకు తొలగించేందుకు తమ సొంత నిధులతో, జెసిబిలను పెట్టించి ఆ డంపింగ్ యార్డ్‌లో ఉండేటటువంటి చెత్తను కూడా తొలగించడం జరిగిందని, దీనికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు చైర్పర్సన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు వి.వి.పాలెం విద్యార్థులు ఎంపిక




**కందుకూరు, (రాజధాని వార్తలు):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా పోటీల ఎంపికలలో భాగంగా 18వ తేదీ పాకల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు జిల్లా ఖో ఖో జట్ల ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలేటివారిపాలెం విద్యార్థులు 17 సంవత్సరాల విభాగంలో చప్పిడి అశ్విత, 14 సంవత్సరాల విభాగంలో చొప్పర లోకేష్,, ఈర్ల పూజిత రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనటానికి అర్హత సాధించారు. అదేవిధంగా 19వ తేదీన కనిగిరి నియోజక వర్గం లోని కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా కబడ్డి సెలక్షన్స్‌లో 17 సంవత్సరాల విభాగంలో మర్రి మణి విష్ణు, 14 సంవత్సరాల విభాగంలో గూడూరు సంతోష్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనారు. వీరందరూ త్వరలో కర్నూల్, మచిలీ పట్నంలో జరగబోవు రాష్ట్ర స్థాయి ఖోఖో, కబడ్డీ పోటీలలో పాల్గొం టారని వలేటి వారిపాలెం జడ్పి ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కత్తి. ఐజక్ గురువారం విలేఖరులకు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రావీణ్యం సాధించి చదువుతున్న పాఠశాలకు అదేవిధంగా గ్రామానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలని ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం.ఎస్వీ.ఎన్.కమల్ కుమార్ పేర్కొ న్నారు. పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులు అందించి మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కత్తి ఐజక్‌ను పలువురు ఉపాధ్యాయులు అభినందించి మునుముందు విద్యార్థు లను అత్యుత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేకంగా క్రీడాభినందనలు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం

**రేణిగుంట, (రాజధాని వార్తలు):** సార్వత్రిక బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవంలో భాగంగా 20-11-2025న అంతర్జాతీయ బాలల దినోత్సవం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఆర్.మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం బాలల రక్షణ, భాగస్వామ్యం, మరియు సమాజంలో బాలహక్కులపై అవగాహన పెంపొందించడం నవంబర్ 14 నుండి నవంబర్ 20వ తేదీ వరకు వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాల్లో అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో సెన్సిటైజేషన్ సెషన్లు, బాలస్నేహపూర్వక సమావేశాలు, పోస్టర్ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు బాల్య వివాహం, బాల కార్మికులు, అక్రమ రవాణా, విద్యా హక్కు, భద్రత వంటి అంశాలపై విస్తృత కార్యకలాపాలు నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కె.నారాయణ మాట్లా డుతూ, "బాల్యం అమూల్యమైనదని చిన్నప్పటినుంచి ఉ న్నతమైన ఆలోచనలతో, ఉన్నతమైన లక్ష్యాలతో, క్రమశిక్షణతో ముందుకు సాగాలని, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో భవిష్య త్తును నిర్మించుకోవాలని, పాఠశాల స్థాయిలోనే మంచి స్నేహబం ధాలను నిర్మించుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ "పిల్లలు హక్కులతో పాటు తమ బాధ్యతలను కూడా గుర్తు పెట్టుకోవాలని, చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యా తలు తీసుకు రావాలని తెలిపారు.



వన్ స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ రోజా రమణి పిల్లలతో మెదడుకు మేత, కథలు పంచుకున్నారు. ఐసిడీఎస్ సూపర్వైజర్ హైమావతి మాట్లాడుతూ బాలికల విద్యా ప్రాధాన్యత గురించి తెలియజేసారు. ప్రగతి సంస్థ రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ బాలల హక్కుల గురించి క్లుప్తంగా పిల్లలకు తెలియజేశారు. వ్యాసరచన పోటీలలో విజేతలైన పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్ సురేష్, వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**కందుకూరు, (రాజధాని వార్తలు):** గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 7వరోజు వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా వివిధ పోటీలలో పాల్గొన్న విజేతలకు ముఖ్య అతిథు లుగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం నరసింహమూర్తి, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దండోరా దాసు, రిటైర్డ్ హెడ్మాస్టర్ జి వెంకట శేషగిరిరావు విద్యార్థులకు బహుమతులను అందజేశారు. మంచి విజ్ఞానదాయకమైన పుస్తకాలు గ్రంథ ఆలయంలో లభిస్తా యని వాటిని విద్యార్థులు అందరూ చదవాలని పుస్తకాలు కొనలేని వారికి సదుపాయంగా ప్రభుత్వం పుస్తక బాండాగారాలను నెలకొ ల్పినారని ఇక్కడ పుస్తకాలు ఉచితముగా చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చునని చెప్పారు. జ్ఞానమే కాకుండా వినయం విధేయత క్రమ శిక్షణ మొదలగు అంశములు గ్రంథాల వలన తెలుసుకోవచ్చునని విద్యార్థులు గ్రంథాలయాలు ఉపయోగించుకో వాలని అన్నారు. విజేతలైన విద్యార్థులకు గ్రంథ పాలకురాలు పి.నాగరజిని బహుమతులను అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రుయా ఆస్పత్రిలో రేడియో థెరపీ యంత్రాన్ని ఏర్పాటు చేయాలి : సిపిఎం

**తిరుపతి, (రాజధాని వార్తలు):** రాయలసీమకే తలమానికంగా ఉన్న తిరుపతి ఎస్ వి ఆర్ ఆర్ రుయా హాస్పిటల్ నందు క్యాన్సర్ నిర్ధారణ, నివారణ యంత్రం రేడియో థెరపీ ఏర్పాటు వెంటనే చేయాలని సిపిఎం జిల్లా కమిటీ ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తుంది. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లా డుతూ ప్రజల ఆరోగ్యం పట్ల పాలకుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో రుయా హాస్పి టల్ క్యాన్సర్ రోగుల దుస్థితిని బట్టి అర్థం చేసుకోవచ్చు. 2024 సంవత్సరంలో 140 మంది రోగులు చికిత్స పొందుతే 2025 సంవత్సరానికి 500 మంది పది నెలలకే నమోద య్యారు. వీరికి రోగ నిర్ధారణ నివారణ కార్యక్రమాలు వైద్యం అందించాలంటే రేడియో థెరపీ యంత్రం ఆవశ్యకత ఉంది. ఈ యంత్రం లేని కారణంగా రోగులు సిమ్స్, టాటా క్యాన్సర్ ఆసుపత్రిని ఆశ్రయిస్తే మూడు నెలల సమయం పడుతుందని తెలుపుతున్నారు. మూడు నెలలు వేచి ఉంటే రోగం ముదిరిపోయి ప్రాణాపాయ స్థితికి వస్తుందని రోగులు ఇబ్బంది పడుతున్నారు. చేసేది లేక లక్షలు వెచ్చించి ప్రైవేటు వైద్యాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రాముఖ్యత కలిగిన ఈ సమస్యను పరిష్కరించడానికి 20 కోట్లు రూపాయలు వెచ్చించే పరిస్థితిలో ప్రభుత్వం లేదంటే పాలకులు పేదల ఆరోగ్యం పట్ల, డబ్బు పెట్టలేని పేదల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో సులభంగా




అర్థమవుతుంది. రాయలసీమ వాసినని పదేపదే తెలిపే ముఖ్య మంత్రి ఈ సమస్యను పట్టించుకోకపోవడం సరైనది కాదు. జిల్లా లోని ప్రజాప్రతి నిధులు స్పందించాలని సిపిఎం కోరుతుంది. ప్రజారోగ్య రక్షణకు అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు కలిసి రావాలని సిపిఎం పిలుపునిస్తుంది.

# శ్రీకాళహస్తీశ్వర అసోసియేషన్ వారు నిర్వహించిన కార్తీక వన భోజనాలు



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తీశ్వర పరిరక్షణ సమితి పరిరక్షణ సమితి అధ్యక్షులు అట్ల పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సుఖ బ్రహ్మాస్త్రంలో వన మహోత్సవం జరిగింది. ఈ వన మహోత్సవంలో అట్లా పురుషోత్తం గౌడ్ మాట్లాడుతూ గతంలో గతంలో మొదటగా నది ప్రక్షాళన చేసాము, తర్వాత దేవస్థానం వారు ముందుకు వచ్చి ప్రక్షాళన చేశారు. అలాగే దేవాలయంలో పని సమస్యలను పరిష్కారం దిశగాతీసుకెళ్లాము తిరుమలలో ఆర్టీసీ బస్సులపై నమో వెంకటేశాయ రాస్తారో అలాగే శ్రీకాళహస్తి బస్సు డిపోల పైన డిపో మేనేజర్ఈవో ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో అట్ల పురుషోత్తం గౌడ్, బి.వెంకయ్య ఈశ్వర్ స్వామి రమేష్, డాక్టర్ లక్ష్మీనారాయణ శంకర్, కొండుగోరుకృష్ణ ప్రసాద్,ఉ దయగిరి మోహన్ గౌడ్, పిఎం చంద్ర, త్యాగణం భక్తవత్సలు, వి సుబ్రహ్మ ణ్యం, జె.దుర్గాప్రసాద్, త్యాగనం శైలిజా, బి.రేణుకా దేవి, పరమేశ్వరయ్య, ముని సుబ్బారెడ్డి, తదితరులు పరిరక్షణ సమితి సభ్యులు అందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ మనందరి బాధ్యత : ఎంపీడీవో శ్రీకాళహస్తి పద్మజ






**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ఎర్రగుడిపాడులో జరిగిన గ్రామసభలో శ్రీకాళహస్తి మండలం ఎర్రగుడిపాడు గ్రామంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఎంపీడీవో పద్మజ బాలల హక్కులు సంరక్షణ వారోత్సవాలు ముగింపు సందర్భంగా గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలకు పెద్దలతో పెద్దలతో పాటు హక్కులున్నాయని వాటి సంరక్షణకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలలందరికీ జీవించే హక్కు రక్షణ పొందే హక్కు విద్యా హక్కు పాల్గొనే హక్కు ఆహారం ఆరోగ్యం పొందే హక్కు ఉన్నాయని వీటికి సంరక్షణకు ప్రభుత్వంతోపాటు ప్రగతి స్వచ్ఛంద సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో కృషి చేస్తున్నదని తెలిపారు.

అలాగే శ్రీకాళహస్తి రూరల్ మండలం ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళ పూరి ప్రాథమిక పాఠశా లలో విద్యార్థులకు అవగాహన కల్పించి గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు సాధిక్ భాష ఉపాధ్యాయులు మణి చంద్ర మోహన్ బాబు జ్ఞాన ప్రసూన ప్రగతి స్వచ్ఛంద సంస్థ కో కన్వీనర్ రామచంద్ర గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడికకు 36 ఏళ్ళు

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో కందాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి.రమణ పాల్గొన్నారు. కె.వి రమణ మాట్లాడుతూ ఏ దేశానికైనా బాలలే తరగని సంపద. అందుకే వారి రక్షణ, సంరక్షణ, ఆయా ప్రభుత్వాల బాధ్యత, కర్తవ్యం కూడా వారు బాల్యం నుంచే సంపూర్ణంగా ఎదగాలి. బాధ్యతా యుతమైన పౌరులుగా మారాలి. ఆ విధంగా ఉండేలా మన రాజ్యాంగంలో అనేక చట్టాలు రూపొందించారు. హక్కులు పెద్దవా రికే కాదు, బాలలకు కూడా వర్తిస్తాయి. బాలల సంపూర్ణ వికాసా నికి అభివృద్ధికి అండగా నిలబడతామని, బాలల హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడతామని 'అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక యు.ఎన్.సి.ఆర్.సి (యునైటెడ్ నేషన్స్ కన్వెన్షన్ ఆన్ ది రైట్స్ అఫ్ ది చైల్డ్) పేర్కొంది. దీని ప్రకారం అమ్మ కడుపులో ఉన్న శిశువు నుంచి 18 ఏళ్లలోపు వారందరూ బాలలే అని తీర్మానించింది. ఆ విధంగా 1959 లో ఐక్యరాజ్యసమితి బాలల హక్కులను ప్రకటించింది. 1989 నవంబరు 20న ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 'బాలల హక్కుల ఒడంబడిక' పై అప్పట్లో 180 దేశాలు సంతకం చేశాయి. నవంబరు 20న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. భారత ప్రభుత్వం ఎన్నో చర్చోపచర్చల తరువాత 1992 డిసెంబరు 11న సంతకం చేసి వీటి అమలుకు ఎన్నో చట్టాలు, విధానాలు, పథకాలు, కార్యక్రమాలు రూపొందించి అమలుకు కృషి చేస్తోంది. ఆ విధంగా యు.ఎన్.సి.ఆర్.సి కి నేటితో 36 ఏళ్ళు నిండాయి. ప్రపంచ బాలల జీవితాలను మార్చడంలోను వారి అభ్యున్నతికి 'యు.ఎన్.సి.ఆర్.సి' ఈ 36 ఏళ్ళలో చేసిన కృషి మరువలేనిది. అన్ని దేశాల ఆమోదం పొందిన ఏకైక తీర్మానం 'యు.ఎన్.సి. ఆర్.సి' అని చెప్పవచ్చు. బాలల హక్కులను నాలుగు రకాలుగా చెప్పుకోవచ్చు. జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చేందే హక్కు, భాగస్వామ్యపు హక్కు. అయితే ఈ 36 ఏళ్ళలో అవగాహన, ప్రచార లోపం వల్ల పలు చోట్ల నేటికీ బాలల హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 36 ఏళ్ళ ఒడంబడికను సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. ఒడం బడికలో పేర్కొన్న అంశాల్లో ఇప్పటి వరకు మార్పేమీ లేదు.




అలాగే ఫలాన తేదీలోగా ఒడంబడిక అంశాలను అమలు చేయా లని నిబంధన కూడా లేదు. ఇది నిరంతరం జరిగే ప్రక్రియగా పేర్కొనాలి. కాని నేడు 36 ఏళ్ళ తరువాత ప్రపంచ బాలల స్థితిగతులలో, వారి ఆలోచనల్లో అనేక కొత్త మార్పులు, కూర్పులు, కొత్త సమస్యలు వచ్చి చేరాయి. వాతావరణంలో మార్పులు, పరిసరాలలో మార్పులు, వలసలు, సంఘర్షణలు, అనాదరణ- అన్యాయాలు, కుటుంబ కలహాలు, పేద-గొప్ప తారతమ్యాలు, సెల్ ఫోన్ల వాడకం సోషల్ మీడియా ప్రభావం వంటి అనేక సమస్యలతో ప్రపంచ బాలలు సతమతమవుతు న్నారు. ఈ సమస్యలను ఎదుర్కొనడంలోను, పరిష్కారం పొం దడంలోను సరైన మార్గదర్శనం అవసరం. కొత్త కొత్త సమస్యలతో బాలల హక్కులకు విఘాతం ఏర్పడుతుంది. హక్కులు పరిరక్షిం చుకోవడం కోసం కొత్త మార్గాలను అన్వేషించాలి. ఉప శమనం పొందే విధంగా ప్రభుత్వంతో పాటు సమాజం బాధ్యత వహిం చాలి. స్నేహపూర్వక సమాజంలో మాత్రమే ఇది సాధ్యం, జాతి, జాతీయత, వర్ణ, మత, భాష, స్త్రీ, పురుష, సాంస్కృతిక భేదం లేకుండా ప్రపంచ బాలలందరికి ఈ హక్కు చెందాలన్నది బాలల హక్కుల అంతర్జాతీయ మహాసభ ఉద్దేశం. 'నేటి బాలలే నేటి పౌరులు' కాబట్టి ఆ దిశగా నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు వీ.వరప్రసాద్ ఇతర ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 106ఏ 2026 సంవత్సర గవర్నర్‌గా చారుగుళ్ల



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** ఖమ్మం పట్టణం వాసవి గార్డెన్స్ లో జరిగిన నూతన సంవత్సరం 2026 కాలానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ నియామక ప్రక్రియలో భాగంగా భద్రాచలం వాస్తవ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తాజా మాజీ అధ్యక్షులు మరియు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ అయిన చారుగుళ్ళ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా ఇటు భద్రాచల పట్టణం మరియు జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ వి 106 ఏను సేవా కార్యక్రమాల్లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌లో ప్రథమ స్థానంలో ఉంచడానికి శాయశక్తుల ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు తోకల నాగేశ్వరరావు, అద్దంకి శ్రీనివాసమూర్తి, రీజియన్ చైర్మన్ సీమకుర్తి రాజ మనోహర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రేపాక ధనుంజయ రాజ మనోహర్, సముద్రాల అనిల్ కుమార్ పెనుగొండ సంతోష్ ధూప కుంట్ల అనిల్ మరియు ఇతర వాసవి క్లబ్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల నిర్వహకులుగా గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఎలక్షన్ ఆఫీసర్‌గా కడవెండి శ్రీనివాస్, రేగురి హనుమంతరావు, దోసపాటి వెంకటేశ్వరరావు, పోలిశెట్టి శివ కుమార్, కొత్త వెంకటేశ్వరరావు సభ్యులుగా వ్యవహరించడం జరిగినది.

# బాలల సంరక్షణ అందరి బాధ్యత : శ్రీకాళహస్తి ఎంపీడీవో పద్మజ




**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** బాలల సంరక్షణ మనందరి బాధ్యత అని శ్రీకాళహస్తి ఎంపిడిఓ పద్మజ పేర్కొన్నారు. శ్రీకాళహస్తి మండలం ఎర్రగుడిపాడు గ్రామంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఎంపీడీవో పద్మజ బాలల హక్కులు సంరక్షణ వారోత్సవాలు ముగింపు సందర్భంగా గోడపత్రికలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలలకు పెద్దలతో పెద్దలతో పాటు హక్కులున్నాయని వాటి సంరక్షణకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె తెలిపారు ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాలలందరికీ జీవించే హక్కు రక్షణ పొందే హక్కు విద్యా హక్కు పాల్గొనే హక్కు ఆహారం ఆరోగ్యం పొందే హక్కు ఉన్నాయని వీటికి సంరక్షణకు ప్రభుత్వంతోపాటు ప్రగతి స్వచ్ఛంద సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో కృషి చేస్తున్నదని తెలిపారు. అలాగే శ్రీకాళహస్తి రూరల్ మండలం ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళ పూరి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించి గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సాధిక్ భాష ఉపాధ్యాయులు మణి చంద్ర మోహన్ బాబు జ్ఞాన ప్రసూన ప్రగతి స్వచ్ఛంద సంస్థ కో కన్వీనర్ రామ చంద్ర గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై నా దృష్టి

## - ఏపీ ఈ ఎం సి ఎల్ చైర్మన్‌గా సంవత్సరం పూర్తి
## - ఏపీ ఈ ఎం సి ఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఈఎంసిఎల్) చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించి నేటితో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన తెలిపిన నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలియజేశారు. గత ఒక సంవత్సరంలో పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ప్రతి కార్యక్రమం, అమలు చేసిన ప్రతి ప్రాజెక్టు, ఇవి అన్నీ నా వ్యక్తిగత కృషికన్నా, ప్రభుత్వ మార్గదర్శకాలు, సంస్థ సిబ్బంది సహకారం, జిల్లా నాయకుల ప్రోత్సాహం కలిసివచ్చిన ఫలితాలే అని ఆయన నా హృదయం చెబుతుంది. పర్యావరణ పరిరక్షణపై మా దృఢ సంకల్పం, రాష్ట్ర వ్యాప్తంగా పర్యావరణ ప్రమాణాలను మెరుగుపరచడానికి పరిశ్రమలు, మున్సిపాలిటీలు మరియు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ అనేక కీలక చర్యలు చేపట్టాము. కాలుష్య నియంత్రణను మరింత కఠినంగా, ప్రజలకు అనుకూలంగా మార్చేందుకు ఈ కాలంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చాను. పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన మా ప్రధాన లక్ష్యం, కార్పొరేషన్ కార్యకలాపాలు మరింత పారదర్శకంగా ఉండేందుకు డిజిటల్ మానిటరింగ్, ఆటోమేషన్ వంటి ఆధునిక వ్యవస్థలను ప్రవేశపెట్టాము. ప్రతి ప్రాజెక్టు అమలులో బాధ్యత, నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చాను, సమగ్ర గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి పర్యావరణ సంబంధిత ప్రాజెక్టులను వేగవంతం చేస్తూ, రాష్ట్రంలో ఉన్నత స్థాయి గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి కట్టుబడి పనిచేశాను. ఈ ప్రయాణంలో నా పాత్రకు వచ్చిన ఫలితాలను ప్రజల విశ్వాసంగా భావిస్తున్నాను. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే సేవా వైఖరి ప్రజలకు ఉపయోగపడే విధంగా పర్యావరణ మార్గదర్శకాలను అమలు చేయడానికి ఎల్లప్పుడూ కృషి చేశాను. పర్యావరణ పరిరక్షణ అనేది ఒక అధికారిక బాధ్యత మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఇచ్చే మా వాగ్దానం అని నేను నమ్ముతాను. కూటమి ప్రభుత్వం విశ్వాసానికి నన్ను నిలబెట్టిన నాయకత్వం కూటమి ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సంస్థను ముందుకు తీసుకెళ్లడంలో మేనేజ్మెంట్‌తో సమన్వయంతో పనిచేసాను. ఈ ప్రయాణంలో నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కి, పవన్ కళ్యాణ్‌కి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి, అలాగే నెల్లూరు జిల్లా నాయకులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. రాబోయే రోజుల్లో పర్యావరణ సంరక్షణ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే విధంగా మరింత కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నట్లు ఏపీ ఈ ఎం సి ఎల్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు.

# మాజీ మంత్రి కన్నబాబుపై ఎమ్మెల్యే రాజప్ప ఆగ్రహం

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** మాజీ మంత్రి కురసాల కన్నబాబు వ్యాఖ్యలపై పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సామర్లకోట మండలం అచ్చంపేట కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ పూర్తిగా విఫలమైందన్నారు. అటువంటి వైఫల్యాల నుంచి వచ్చిన కన్నబాబుకు కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే నైతిక అర్హత లేదని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. ఆయన వ్యవసాయ మంత్రిగా ఉండగా రైతుల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుంటే ఆయన ఓర్వలేకపోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు విపరీతంగా జరిగాయన్నారు. కేంద్రం అందించిన సాయం తప్ప రాష్ట్రం నుంచి రైతులకు ఎలాంటి సహకారాన్నీ అందించలేదన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్రం అందించే సాయంతో పాటు రాష్ట్రం నుంచి సాయం కలిపి తాజాగా రైతులకు అందిస్తే వారి ప్రభుత్వానికి మద్దతుగా ఏవో మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. అత్యాధునిక డ్రోన్ పరిజ్ఞానంతో వ్యవసాయం చేసుకునే పరిస్థితిని కూటమి ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వం మాత్రం రైతులకు ఎలాంటి మేలు చెయ్యలేదని, తమ ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని, ఇకపై వైసీపీ అధికారంలోకి రావడమే కష్టమని ఎమ్మెల్యే అన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan